నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | జూలై 07, 2024 | www.navatelangana.com

వంద పడకల ఆస్పత్రికి మిషన్ భగీరథ మంచినీటి పైపులైన్

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు లో ఉన్న 100 పడకల ఆస్పత్రికి మిషన్ భగీరథ పైప్ లైన్ వేసు న్నారని కౌన్సిలర్ దేశవాలి సతీష్ కుమార్ అన్నారు. మున్సిపల్ సిబ్బంది, వంద పడకల ఆస్పత్రి కి వచ్చే రోగులకు , వారి వెంట వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకు ండా తాగునీటి అవసరాలు తీర్చ డానికి మంచినీటి లైన్ ను వేయి ంచడం జరుగు తుంది. ఇక్కడ జరుగు తున్న పను లను కౌన్సిలర్ దేశవాలి సతీష్‌కుమార్ దగ్గరుండి చూసుకుంటున్నారు.

మొక్కుబడిగా సాగిన 'వనమహోత్సవం'

నవతెలంగాణ- బాలానగర్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం బాలానగర్ మండల పరిధిలోని ఆరు రైతువేదికల వద్ద మండల అధికారులు వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిది లోని మూతి ఘనపూర్, ఉడి త్యాల, పెద్దరేవెల్లి, చిన్న రేవెల్లి.,పెద్దాయపల్లి, కేతిరెడ్డిపల్లి, గ్రామంలో నిర్వహి ంచారు. గత పది సంవత్సరాల నుండి అధికారులు బంజరు భూములలో రోడ్డు ఇరుప్రక్కల మొక్కలు నాటు తున్నారే తప్ప ఇప్పటివరకు పెరిగి పెద్దవైన మొక్కలు ఏవి లేవని కొందరు ఆరోపించారు. మొక్కు బడిగా సాగుతున్న మహోత్సవ కార్యక్రమం అధికారుల ఆదేశాలను సారమే కొన సాగుతుంది తప్ప ఉద్దేశపూర్వకంగా మాత్రం లేదని పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అన్నారు.

అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని నిరాహార దీక్షలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అంగన్వాడీలకు పదవి విరమణ తర్వాత బెనిఫిట్ ఇవ్వాలని ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో 60 సంవత్సరాల పైబడిన అంగన్వాడీ టీచర్లకు 2 లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు, జీవితంలో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన ప్రసంగిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం 60 సంవత్సరాలు పైబడిన అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు, లక్షగా పెన్షన్ కూడా ఇస్తామని ప్రకటించి, ప్రభుత్వం మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువగా రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని చెప్పడం భావ్యం కాదన్నారు. ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వకుండానే నిర్లక్ష్యంగా వారి స్థానంలో కొత్తవారిని రిక్రూట్మెంట్ చేయడము వారిని ఇంటికి పంపడం న్యాయం కాదన్నారు. దానిని నిరసిస్తూ జులై 5వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమం ఉంటుందన్నారు. 6న రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయనిశనివారం దీక్షలో భారతమ్మ, నరసమ్మ, పోచమ్మలు కూర్చున్నారు.వారికి మద్దతుగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరద గాలెన్న, జిల్లా నాయకులు వెంకటయ్య, సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, ,కావలి రాజు ,తిరుపతయ్య,లక్ష్మణ్,సయ్యద్‌గౌస్,సురేష్ తదితరులు రిలే దీక్షలకు మద్దతుగా సంఘీభావంగా కూర్చున్నారు.వారికి మద్దతుగా భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆవాజ్‌ల సంఘలు మద్దతు తెలిపాయి

పీజీ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

భావోద్వేగాల మధ్య పీజీ (జంతుశాస్త్రం) జూనియర్లు తమ అభిమాన సీనియర్లకు వీడ్కోలు చెప్పేందుకు స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలోని జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం ఎంతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్. డాక్టర్. ఎం. విజయ్ కుమార్ మాట్లాడుతూ తర్వాత సెట్, నెట్, పిహెచ్డి, వంటి రీసెర్చ్ రంగంలోనే కాక ఫారెస్ట్, ఫిషరీస్,అనిమల్ హస్బెండ్రీ వంటి అనేక అద్భుతమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధిం చాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్. హెచ్.ఆర్. అనిత మాట్లాడుతూ విద్యార్థినిలు ఆత్మ విశ్వాసాన్ని, కార్యదీక్షను పెంపొందించుకొని ముందుకు సాగాలని కళాశాల వారికి నేర్పిన విలువలను ఎప్పటికీ మర్చిపోరాదని వారి భవిష్యత్తును వారే బంగారు బాటలు వేసుకోవాలన్నారు. జంతు శాస్త్ర విభాగ అధిపతి జి స్వాతి మాట్లాడుతూ సబ్జెక్టుకు సంబంధించిన అన్ని అంశాలపై పట్టు సాధించినప్పుడే తమ కెరీర్ అభివృద్ధికి బాటలు వేసుకోగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాస్, వర్ధిని ప్రియా, నాగలింగం, డాక్టర్. బి. మధుసూదన్ డాక్టర్ సి.హెచ్. శివప్రసాద్,ఎం వెంకటం రమణమూర్తి, అమీనా తదితరులు పాల్గొన్నారు.

కోర్టు డ్యూటీ పోలీసు అధికారుల పాత్ర కీలకం

- జిల్లా ఎస్పీ డి.జానకి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

వివిధ కేసులలో నేరస్తులకు శిక్షలు పడటంలో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కోర్టు లో పనిచేసే పోలీస్ ఇతర అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టులో చార్జిషీట్ వేసిన ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేటట్లు పోలీస్ అధికారులు పనిచేయాలని తెలిపారు.నేరాలకు పాల్పడితే శిక్షపడుతుందనే భయాన్ని నేరస్థులకు కలిగించాలన్నారు. కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులు, కోర్ట్ లైసన్ అధికారులు పిప్పిలతో సమన్వయంతో కృషి చేయాలని, నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయం కలగాలని, కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని పేరొకొన్నారు, నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైయిన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు, లేదా సాంకేతిక మరియు వైద్య ఆధారాలను సేకరించి వాటి సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్థులకు కోర్టులో శిక్ష విధించడం జరుగుతుంది అని తద్వారా నేరస్తుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలన్నారు. రానున్న రోజుల్లో నేరస్తుల నేరాలను నిరూపణ శాతాన్ని పెంపోందించాలని ముఖ్యంగా నేరస్తులకు శిక్ష పడటం ద్వారా భాధితలకు పోలీసు వ్యవస్థ పై నమ్మకం పెరుగుతుందని ఎస్పీ అన్నారు. అందుకు కోర్టు డ్యూటీ అధికారులు తగు జాగ్రతలు తీసుకోవాలని, కాంటెస్టెడ్ కేసులలో నిందితులు బాధితులను భయపెట్టడం, ప్రలోబాలకు, వత్తిడికి మరియు ఇబ్బందులకు గురి చేయడం వంటివి జరిగే అవకాశం ఉంటుందని అందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధితులతో మాట్లా డాలన్నారు. ముద్దాయిలు కోర్టుకు హాజరయ్యేలా చూసుకోవాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు.కాంటెస్టెడ్ కేసుల ప్రతి దశను ఎప్పటికప్పుడు ఎస్సై లకు, ఇన్‌స్పెక్టర్‌లకు తెలియ జేయాలన్నారు.కోర్టు డ్యూటీ అధి కారులు, లైసనింగ్ అధికారులు సమిష్టిగా పని శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, రాంబక్ష్, పి జనార్ధన్, పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ, అధికారులు పాల్గొన్నారు.



రహదారులు అధ్వాన్నం

- తప్పని ప్రయాణికుల అవస్థలు
- పూర్తి కావల్సినవి 3500 కిలోమీటర్లు
- మండల లింకు రోడ్లు లేక గ్రామస్తుల అవస్థలు
- రోడ్లు అస్తవ్యవస్థం
- ఆందోళనలో ప్రజలు
- రోడ్లను వెంటనే పూర్తి చేయాలి వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

గత 10 ఏళ్లుగా బీఆర్ఎస్ పాలించిన గ్రామల నుంచి మండలాలకు లింకు రోడ్ల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన పాలకులు ఇప్పుడా ఊసే ఎత్తడం లేదు. అనేక రోడ్లు కంకర లేచిపోయి రోడ్లు అస్థవ్యస్థంగా మారాయి.రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు కనీసం ఫార్మెషన్ రోడ్డయినా వేయలేదు. ఉమ్మడి జిల్లాలో 3500 కిలోమీటర్లకు పైగా రోడ్లను వేయాల్సింది. ఇవి కేవలం అధికారులు పంపిన నివేదిక లెక్కల ప్రకారమే. ఇంకా అనేక రోడ్లు మరమ్మతులకు నోచుకోక ద్విచక్ర వాహన దారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లను వేయక పోవడంతో ఒక అలంపూర్ నియోజక వర్గంలోనే 80 శాతం గ్రామాలకు రోడ్లు లేక గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రావడం లేదని ఆ ప్రాంత ప్రజలు తెలిపారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్‌అండ్‌బీ, పంచాయితీ రాజ్ రోడ్లు అధ్వాన్నంగా మారాయి.అనేక రోడ్లు కంకర లేచి గుంతలు పడి రాకపోకలకు కష్టంగా మారింది. గత ఐదేళ్ల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ రోడ్లగురించి కనీసం పట్టించు కోలేదు. రోడ్ల మరమ్మతులు, కొత్తరోడ్ల ఏర్పాటుపై కనీసం దృష్టి సారించలేదు.2014 నుంచి 2023 వరకు జాతీయ, జిల్లా రహదారులను తప్ప గ్రామీణ ప్రాంతాల గురించి ఏనాడు మాట్లాడలేదు.గద్వాల జిల్లా కేటీదొడ్డి మండల కేంద్రం నుంచి చింతలకుంట వరకు రోడ్డు వేయలేదు. షాగదోణ నుంచి గట్టు మండల కేంద్రానికి రోడ్డు లేక వర్షాం కాలం వస్తే చాలు నానా అవస్థలు పడుతున్నారు. మరీ ముఖ్యంగా ఉండవల్లి నుంచి మారుమునుగాల గ్రామం వరకు ఫార్మెషన్ రోడ్డు లేదు. గద్వాల జిల్లాలో 20 గ్రామాలకు పైగా రోడ్డు సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ప్రజలు తెలిపారు. మండల ఎఇలు జిల్లా పరిషత్ సమావేశాలలో అనేక సార్లు రోడ్ల పరిస్థితిపై రిపోర్టు ఇచ్చినా జిల్లా అధికారులు



స్పందించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ధరూర్ మండల పరిధిలో నీలహళ్లి, ర్యాలంపాడు, కోతలగిద్ద, రావులపల్లి జింకుంట గ్రామాలకు రోడ్లు సౌకర్యం లేక ప్రయాణికులు మండల, జిల్లా కేంద్రానికి రావడానికి అవస్థలు పడుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 920.7 కిలోమీటర్ల రోడ్డు వేయాల్సి ఉంది. నాగర్‌కర్నూల్‌లో 991.6 నారాయణపేట జిల్లాలో 447.6 కిలోమీటర్లు, వనపర్తిలో 525.6 కిలోమీటర్లు, గద్వాల జిల్లాలో 446.6 కిలోమీటర్ల మేర రోడ్లను వేయాల్సి ఉంది.రోడ్లను వేయకపోవడంతో ద్విచక్ర వాహన దారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. వనపర్తి జిల్లా ఖిలాఘన పూర్ మండలం అప్పారెడ్డిపల్లి, సల్కిలపూర్, మామిడిమాడ, పర్వతాపూర్, కమలదీన్‌పూర్, గోకారం, అంబాయిపల్లి, తాళ్లగడ్డ, ఖాసీంనగర్‌తండ, బీక్యతాండ తధితరుల గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదు.నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం కార్వంగ గ్రామం నుంచి నందిపేట, జమిస్తాపూర్‌ను కలు పుతూ మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం లేదు. ఇక్కడి నుంచి బస్సులు లేక ప్రతి రోజు వందల మంది ప్రయా ణికలు కాలినడకన మండల కేంద్రా నికి వచ్చిపోతుంటారు. గర్భిణీలు,ఆరోగ్యాలు బాగ లేని వారు పడే బాదులు వర్ణనాతీతం. తిర్మలాపూర్ నుంచి సదగోడు మూడు కిలో మీటర్లు, ఉప్పరిపల్లి నుంచి మామిళ్లపల్లి వరకు 3 కిలో మీటర్లు, రాయిచెడ్ నుంచి పిరట్వాన్‌పల్లి వరకు రెండు కిలో మీటర్లు, వెల్జూరు నుంచి తిప్పారు. వరకు రెండు కిలో మీటర్లు, ఉప్పునుంతల నుండి పెద్దాపూర్ 8 కిలోమీటర్లు, ఉప్పునుంతల నుండి మొల్గర 8 కిలోమీటర్లు, మర్రిపల్లి నుంచి లక్ష్మాపూర్ ఐదు కిలోమీటర్లు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. నారాయణపేట జిల్లాలో వల్లంపేట నుంచి ఉట్కూర్ వరకు 4 కిలోమీటర్ల వరకు రోడ్డు వేయాల్సి ఉంది. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి డబల్‌బెడ్ రూములకు వెల్లడానికి రోడ్డు సౌకర్యం లేదు. ఉమ్మడి జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న డబల్‌బెడ్ రూములకు రోడ్డు లేకపోవడంతో గ్రామంలో ఉన్న 3 వేల మంది అనేక ఇబ్బం దులు పడుతున్నారు. ముఖ్యంగా నాగర్‌కర్నూల్ నుండి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి కలిపే శ్రీశైలం రహదారి బూత్పూర్ మండలం గోప్లాపూర్ గ్రామసమీపంలో రోడ్డు దుర్భరంగా మారింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమతులు చేసి అసౌకర్యాన్ని నివారించాలిని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రోడ్లను ఇంకెప్పుడు వేస్తారు.

మనకు తెలంగాణ వచ్చి 10 ఏళ్లయింది.తెలకపల్లి మండలం నందిపేటగ్రామ ప్రజలకు నేటికీ రోడ్డు వేయాలేదు.మాకు రోగాలు, నొప్పులు వస్తే... కష్టాలు చెప్పడం అలవికాదు. నందిపేట నుండి మంతటి గడ్డకు నడిపోవాలి. గర్భిణీల కష్టాలు చెప్పనలవి కాదు. ఇప్పటికైనా మాకు ఫార్మెషన్ రోడ్డు వేయాలని కోరుతున్నాం.

భాస్కర్, నందిపేట గ్రామం, నాగర్‌కర్నూల్ జిల్లా

గ్రామాలకు రోడ్లను వేయాలి



ఈ జిల్లాలో అనేక గ్రామాలకు రోడ్లు లేక ప్రజలు అవస్థలు పడు తున్నారు. ముఖ్యంగా రోడ్లు లేక బస్సు లు రాక ప్రయాణికులు పడే బాధలు పాలకులకు అర్థం కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్లను ఏర్పాటు చేసి ప్రజల అవస్థలు తీర్చాలి.

ఎండీ జబ్బార్,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

భూ సేకరణ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ మహబూబ్‌నగర్



మహబూబ్ నగర్ రూరల్ చించోలి నేషనల్ హైవే 167-N భూ సేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శనివారం జాతీయ రహదారి జరుగుతున్న పనులను పరిశీలించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ నుండి వికారాబాద్ జిల్లా దుగ్యాల గేట్ వరకు 60 కి.మీ మేర ప్యాకేజీ 1పనులలో 40కి.మీ మేర పనులు పూర్తి చేయాలన్నారు.జిల్లాలో భూత్పూర్ నుంచి మొదలైన పనులు జిల్లాలో గండేడ్ మండలం జానంపల్లి వరకు 47 కి.మీ జిల్లాలో పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు.జిల్లా కలెక్టర్ జిల్లాలో భూత్పూర్ లో ప్రారంభం నుండి హన్వాడ వరకు పనులు పరిశీలించి పెండింగ్ భూసేకరణ పనులపై చర్చించారు.భూత్పూర్ సమీపంలో ఉన్న సాగు నీటి చెరువు నేషనల్ హైవే నిర్మాణం లో చెరువు కట్ట దెబ్బ తినకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణంకు అంచనాలు రూపొందించి సమర్పి ంచాలని సాగునీటి శాఖ అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ పట్టణంలో నెక్సస్‌షో రూం నుండి మహబూబ్ నగర్ చించోలి బై పాస్ అలైన్మెంట్‌పాలమూరుయూనివర్సిటీ,వెటర్నరీ కాలేజి, డంపింగ్ యార్డు,చిన్నదార్ పల్లి గోదాం ,హన్వాడ వరకు కలెక్టర్ పరిశీలించారు.డంపింగ్ యార్డ్ తరలింపు పై అధికారులతో చర్చించి త్వరగా వేరే ప్రాంతానికి తరలింపు చేయాలని మున్సిపల్ అధికారులను ఆమె ఆదేశించిచారు.చిన్నదార్ పల్లి వద్ద అటవీ భూములకు సంబంధించి అటవీ శాఖ అనుమతుల కోసం పంపించినట్లు,త్వరగా అను మతుల కోసం ఉన్నతాధికారులతో చర్చించి క్లియర్ చేయాలని సూచించారు.పెండింగ్ భూసేకరణ పూర్తికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు.కలెక్టర్ వెంట నేషనల్ హైవే ఈ. ఈ. ఐ.రమేష్,డి.ఈఈ,ఎస్.రమేష్ బాబు,ప్రాజెక్ట్ ఇంచార్జి,సిబ్బందితదితరులు ఉన్నారు.

పాఠశాలలో సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్
- నెంబర్ 2 పాఠశాలలో భవిత కేంద్రానికి గది కేటాయించకపోవడంతో హెచ్ఎం పై ఆగ్రహం
- కేజీబీవీ పాఠశాలలో షార్ట్ సర్క్యూట్ రాకుండా విద్యుత్ అధికారులచే మరమ్మతులు చేయాలని ఆదేశం

నవతెలంగాణ- మహమ్మదాబాద్

ప్రభుత్వ పాఠశాలలో సమస్యలపై నిర్లక్ష్యం వాయిస్తే కఠిన చర్యలు ఉంటాయని అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు ఎంతమంది వస్తుంటారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వైద్యులకు సూచించారు. నూతనంగా నిర్మించిన యోగ కేంద్రాన్ని పరిశీలించారు. యోగ కేంద్రం పక్కనే నిర్మించిన టాయిలెట్స్ కు నీటి కనెక్షన్ ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్ పై హగ్రహం వ్యక్తం చేశారు.... కేజీబీవీ పాఠశాలలో వర్షాలకు మూడు చోట్ల లీకేజీ గదుల్లోకి నీరు వస్తుందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నెంబర్ 2 ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు లేకపోవడం విద్యార్థులు నీళ్లు లేక చేతులు ఎలా కడుగుతారని, తాగు నీళ్లు ఎక్కడ అని అధికారులను ప్రశ్నించారు. అధికారులు నీళునములుతు సమాధానాలు ఇవ్వడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం భవిత కేంద్రం ఎక్కడ అని విద్యాధికారులను ఆయన ప్రశ్నించగా ప్రధాన ఉపాధ్యాయుడు కార్యాలయంలో భవిత కేంద్రం ఉన్నట్లు పాఠశాల హెచ్ఎం దస్తయ్య అడిషనల్ కలెక్టర్ చూపించారు. దీంతో ఆయన భవిత కేంద్రానికి ప్రత్యేక గది లేకపోవడం ఏమిటి అని ఎంఈఓ, హెచ్ఎం లు ఏం ఏం చేస్తున్నారని వారిపై మండిపడ్డారు.వెంటనే ప్రత్యేక తరగతి గది ఏర్పాటు చేయాలని పాఠశాలల పట్ల దృష్టి సారించి వాటిని పరిశీలించే దిశగా పని చేయాలని అన్నారు.



- భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి

భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల అవరణలో వన మహోత్సవం భాగంగా మొక్కలు నాటాలని అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మండల కేంద్రంలో రైతు వేదిక, కేజీబీవీ పాఠశాలలో వనమాత్సవంలో భాగంగా మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మొక్కలు నాటి వదిలేయకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, ప్రత్యేక అధికారి బి పాండు, మండల వైద్యాధికారి రహమత్, మండల విద్యాధికారి వెంకటయ్య,మండల వ్యవసాయ అధికారి పణిషా, కేజీబీవీ ప్రిన్సిపాల్ లక్ష్మి బాయి, ఏపీవో హరిచంద్రుడు, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, టి ఏఆంజనేయులు, గ్రామస్తులు మాజీ ఎంపీపీ శాంతి రంగ్యరామ్ లాల్,రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ



హన్వాద : మండలంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆకస్మికంగా ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఎంపీ డీవో కార్యాలయంలో ప్రజా పాలన దర ఖాస్తులను పరిశీలించారు.ఏమైనా ఇబ్బం దులు ఉంటే తెలియజేయాలని అన్నారు.కస్తూర్బా పాఠశాలలో విద్యార్థు లకు అందిస్తున్న భోజనాన్ని పరిశీ లించారు. నాణ్యమైన భోజనం అందిం చాలని సూచించారు తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సమ స్యల గురించి అడిగారు. వెంటనే భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ కిష్టనాయక్,ఎంపీడీవో యశోదమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లపై అంతా నిర్లక్ష్యం ఎందుకు ?



మిడ్జిల్ :పేదల పిల్లల కోసం ప్రభుత్వం పౌష్టికాహారం అంగన్వాడి సెంటర్ల ద్వారా అందిస్తుంటే పర్యవేక్షణ ఎందుకు చేయడం లేదని అంగన్వాడీ సూపర్వైజర్ కల్పన మిడ్జిల్ అంగన్వాడీ టీచర్ నర్మదపై జిల్లా వెల్ఫేర్ అధికారి జరీనా బేగం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంగ న్వాడీ సెంటరును ఆకస్మిక తనిఖీ చేశారు.అంగన్వాడీ సెంటర్లో కుళ్లిపోయిన గుడ్లు ఉండడంతో అంగన్వాడీ సూపర్వైజర్, టీచరుకు మెమోలు జారీ చేశారు. యన్ఎస్‌యూఐ,మండలఅధ్యక్షులుశ్రీశైలంయాదవ్,సిబ్బందిపై మండిపడ్డారు.

'నాటిన ప్రతి మొక్కను బతికించాలి '

నవతెలంగాణ-గండీడ్



హరితహారం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వర్ష కాలంలో 'వన మహోత్సవం 'పేరుతో కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక,కొండాపూర్ గ్రామ పంచాయతీ, రైతు వేదికల దగ్గర రహదారుల ఇరు వైపులానాటిన ప్రతీ మొక్కను బతికించేలా ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ వి.పాండు అధికారులకు సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని యంత్రాంగం పాలుపంచుకో వాలన్నారు.4లక్షల 40 వేల మొక్కల లక్ష్యంగా పనిచేయ లన్నారు. మొక్కల సంరక్షణకు ఫీల్డ్ అసిస్టెంట్ మొదలు మేట్‌లకు బాధ్యతలను అప్పగించారు.రహదారులకు ఇరువైపులా స్థలం అధికంగా ఉంటే బహుళ వరుసల్లో మొక్కలు నాటనున్నారు .కార్యక్ర మంలో ఎంపీడీవో దేవన్న ఏపీవో హరిశ్చంద్రుడు, అగ్రికల్చర్ ఏవో పనీషా, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి శశికళ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బాలయ్య,మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, నాయకులు కొండారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలి
- ఉద్యోగ జీవితం అంతా సంతృప్తికరం
- రామ్‌లాల్ ఇడి, ఎస్సీ కార్పోరేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా

ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువత, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి. ఉపాది పొందడం ద్వారా సామాజికంగా ఎదగాలి. ప్రతి ఒక్కరూ స్వయం కృషితో ఎదిగే ప్రయత్నంలో ప్రభుత్వం ఇచ్చే చేయూతను ఉపయోగించుకోవాలి.గత ప్రభుత్వమిచ్చిన పథకాలు మా శక్తిమేరకు నిజమైన లబ్ధిదారులకు అందజేశాం.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆధారంగా ఎస్సీలకు వెంటనే తెలియ చేస్తామని ఎస్సీ కార్పోరేషన్ ఈడి,రామ్‌లాల్ నాయక్ అన్నారు. నవతెలంగానతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవతెలంగాణ : గత ప్రభుత్వ హయంలో మీరు ఎటువంటి సంక్షేమ పథకాలు అందజేశారు.

రామ్‌లాల్ : గత ప్రభుతం అనేక సంక్షేమ పథకాలతో పాటు ప్రధానంగా ఎస్సీల కోసం దళితబంధు ప్రవేశపెట్టింది.ఎన్నికల కోడ్ రావడంతో పూర్తి స్థాయిలో పథకాన్ని అమలు చేయలేకపోయాం. నాగర్ కర్నూల్ జిల్లాలో 301 మంది లబ్దిదారులకు దళిత బంధు అందజేశాం.పైలట్ ప్రాజెక్టు ప్రకటిం చిన చారగొండ మండల పరిధిలో 1407 మంది దళిత బంధు అందజేశాం.

నవతెలంగాణ : ఎటువంటి యూనిట్లు అందజేసేవారు ?

రామ్‌లాల్ : ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం నోటిఫైడ్ చేసిన యూనిట్లనే అందజేశాం. ముఖ్యంగా కార్లు, ట్రాక్టర్లు, గేదెలు, పౌల్ట్రీ ఫామ్స్, ఎలక్ట్రికల్ షాపులు, తదితర అనేక యూనిట్లు అందజేశాం.90 శాతం మంది ఉపాధి పొందుతున్నారు. ఉపాధి పొంది వారు ఆర్థికంగా ఎదిగి కుటుంబాన్ని పోషించుకోవాలని కోరుతున్నాం.

నవతెలంగాణ : దళిత యువతకు మీరిచ్చే సూచనలు?

రామ్‌లాల్ :దళితులు ఏ ప్రాజెక్టు అయితే పెట్టదలుచు కున్నారో ముందు ఆరంగంలో శిక్షణ పొందాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. యూనిట్ స్థాపించినప్పుడు దానికి సంబంధిం చిన వ్యయప్రయాసాలు ముందు మనం తెలుసుకోవాలి. అప్పుడే మనకు ఆ రంగం మీద పట్టు ఉంటుంది.

నవతెలంగాణ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏమైనా ఎస్సీలకు పథకాలను ప్రకటించిందా ?

రామ్‌లాల్ : ప్రభుత్వం ఇంకా బడ్జెట్ ప్రవేశపెట్టలేదు. బడ్జెట్‌లో ఎస్సీలకు నిధులు కెటాయింపులను బట్టి మనం ముందుకు వెళ్తాం.అయితే ఇంకా అనేక పథకాలున్నా...కొన్ని పథకాలకు ప్రభుత్వం 70 శాతం సబ్సిడీ ఇస్తోంది.మరి కొన్నింటికీ 80 శాతం కూడా సబ్సిడీ ఇచ్చే అవకాశాలున్నాయి.స్కిల్‌డ్, అన్ స్కిల్‌డ్ నిరుద్యోగు లకు ఇప్పటి వరకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 350 మందికి పథకాలు అందజేశాం.

నవతెలంగాణ: ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు ఎంత మంది ఉన్నారు ?

రామ్‌లాల్ :జిల్లాలో 2 లక్షల మంది ఎస్సీ జనాభా ఉంది. 10 వేల మంది పీజీ, డిగ్రీ 15 వేలు, ఇంటర్ పూర్తి చేసిన వారు 20 వేల మంది ఉన్నారు.వీరిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు.

నవతెలంగాణ: మీ విద్యాభ్యాసం ఎక్కడ జరిగింది ?

రామ్‌లాల్ : నేను 1, 2 తరగతులు కర్వేనా తండాలో చదివాను. మూడో తరగతి జడ్చర్ల హాస్టల్‌లో నాలుగు నుంచి ఏడు వరకు మహబూబ్‌నగర్ హాస్టల్, ఏనిమిది నుంచి మహబూబ్ నగర్ హాస్టల్‌లో టీటీసీ,ఎల్ఎల్‌బి సైతం మహబూబ్‌నగర్‌లోనే పూర్తి చేశాను.

నవతెలంగాణ: మీరు ఉద్యోగం మొదట ఎక్కడ చేశారు ?

రామ్‌లాల్ : నేను మొదట వార్డెన్‌గా కల్వకుర్తి జడ్చర్ల, వసుపుల,బాలనగర్‌లో చేశాను.ఆతర్వాత కల్వకుర్తిలో ఎఎస్‌డ బ్ల్యూఓగా కల్వకుర్తిలో పనిచేశాను. జిల్లా కేంద్రం నాగర్‌కర్నూల్‌లో 2021 నుంచి చేస్తున్నాను.

నవతెలంగాణ: మీ కుటుంబ వివరాలు తెలపండి ?

రామ్‌లాల్ : మా బార్య రాజమణి, నాకు ముగ్గురు కుమారులు, పెద్దబాబు వ్యాపారం,రెండోబాబు ప్రయివేటు లెక్చరర్ మూడో మూడో బాబు లాయర్‌గా పనిచేస్తున్నారు.

నవతెలంగాణ: మీ అబిరుచులు ఏమిటి ?

రామ్‌లాల్ :నాకు ఇష్టమైన నాయకులు అల్లూరి సీతా రామరాజు, నేను ఎక్కువగా చేపలు ఇష్టపడతాను. రాగిఅంబలి వంటివి ఎక్కువగా తీసుకుంటాను. అంబేద్కర్ రచించిన పుస్తకాలు చదువుతాను. తెలుపు రంగు, జానపద పాటలు ఇష్టం. కబడ్డీ ఆటలంటే ఇష్టపడతాను.

విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీసెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి రఫీక్ కుమారుడు ఎండి. సల్మాన్ ఇటీవల స్పోర్ట్స్ పాఠశాలలకు ఎంపికయ్యాడు. ఆత్మకూరు పట్టణంలోని విశ్వభారతి హైస్కూల్‌లో చదువుతున్న సల్మాన్ ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్ష ల్లో ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ పాఠశాలలకు ఎంపికయ్యాడు.

దీంతో శనివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విద్యార్థి సల్మాన్‌ను అభినం దించారు. మరి న్ని విజయాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థి సల్మాన్‌ను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



వనపర్తి : వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన టీపీసీసీ మాజీ సభ్యుడు బండారు శ్రీనివాస్ గౌడ్‌ను శనివారం అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కాంగ్రెస్ యువతరాష్ట్ర అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మచారి, జిల్లా యువత ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ పాండు సాగర్, శ్రీరంగాపురం కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు కాంగ్రెస్ చిన్నగౌడ్, యువత నాయకులు పాటకోట రాజు తదితరులు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా సేవలందించిన శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని కోరారు.

మహిళలను ప్రోత్సహించాలి

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లాలో పారిశ్రమలు నెలకొల్పడమే కాకుండా మహిళా శక్తి పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా మహిళలను ప్రోత్సహించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన మహిళా శక్తి పథకం అమలు, విధి విధానాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెర్ప్ ద్వారా రాష్ట్రంలోని మహిళా సంఘాలకు సబ్సిడీపై రుణాలు ఇచ్చి మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు మహిళా శక్తి పథకం అమలు చేస్తుందన్నారు. వనపర్తి జిల్లాలో మహిళా సంఘాల సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు దాదాపు రూ.327 కోట్లు కేటాయించిందని తెలిపారు. యూనిఫాం స్టిచింగ్, ఎంటర్ప్రైజ్, ఫైనాన్సింగ్, మైక్రో ఫుడ్ ఎంటర్ప్రైజేస్, కస్టమ్ హైరింగ్ సెంటర్, పాడీ పరిశ్రమ, పౌల్ట్రీ, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్లెట్స్, డైరీ పార్లర్, ఈవెంట్ మేనేజ్ మెంట్, క్యాంటీన్ సర్వీసెస్, మీసేవా సెంటర్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్ మెంట్, డ్వాక్రా మహిళా బజార్, సోలార్ పవర్ ప్లాంట్స్ తదితర 15 రకాల పరిశ్రమల ఏర్పాటుకు మహిళా సంఘాల సభ్యులకు అవకాశం కల్పించిందన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు ఈ పారిశ్రామిక రంగాల ఏర్పాటుపై అవగాహన కల్పించి అవసరమైతే శిక్షణ ఇచ్చి యూనిట్లు నెలకొల్పే విధంగా లైన్ డిపార్ట్ మెంట్ అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమైన పనిముట్లు, ఆధునిక యంత్రాల యూనిట్లు నెలకొల్పి అవసరమైన రైతులకు అద్దెకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్స్యకార శాఖ, పశు సంవర్ధక శాఖల అధికారులు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. లబ్ధిదారులను గుర్తించి జిల్లాకు ఇచ్చిన అన్ని యూనిట్లను గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండవ జత ఏకరూప దుస్తుల తయారీ వేగవంతం చేయాలని ఆగస్టు 10 లోగా పూర్తి చేసి విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణాభివద్ధి శాఖ పీడీని ఆదేశించారు. సమావేశం లో డీఆర్‌డీఏ పీడీ డి ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కే వెం కటేశ్వర్ రెడ్డి, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఇస్రామ్ గుర్తింపు కార్డులకు నిధులు విడుదల చేయాలి:నిక్సన్



సమావేశంలో మాట్లాడుతున్న బొబ్బిలి నిక్సన్

నవతెలంగాణ- వనపర్తి

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇస్రామ్ గుర్తింపు కార్డులకు నష్టపరిహారం నిధులు విడుదల చేయాలని బిల్డింగ్ అధార్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గంధం మదన్, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో బిల్డింగ్ అధార్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు నిధులు దుబారా ఖర్చులను అరికట్టాలన్నారు. బోర్డులో అడ్వైజర్ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఖాళీగా ఉన్న ఏసీఎల్ఎఓ, డీసీఎల్ జూనియర్ సీనియర్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయాలని కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్ స్కాలర్షిప్‌లు, గృహవసతి, అడ్డాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వనపర్తి టౌన్ అధ్యక్షుడు బాలస్వామి, ఉపాధ్యక్షులు కురుమన్న, బాలరాజు, కార్యదర్శి రాబర్ట్, సహాయ కార్యదర్శి సి.పుల్లయ్య, నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణ పరిధిలోని కేజీబీవీ విద్యార్థులకు శనివారం తిప్పడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వసంత, సురేష్ కుమార్, ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఆరోగ్య పర్యవేక్షకురాలు నాగలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు అభినందనలు



నవతెలంగాణ-పెబ్బేరు

వనపర్తి మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైప శ్రీనివాస్‌గౌడ్‌ని శనివారం పెబ్బేరు మండల కాంగ్రెస్ శ్రేణులు అభినందించి సత్కారించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకలు గంధం రాజశేఖర్, వెంక టేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ చీర్ల జనార్ధన్, మాజీ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవానికి సన్నద్ధం



- నర్సరీల్లో మొక్కలు సిద్ధం
- ఉపాధి కూలీలతో తీయించిన గుంతలు
- లక్ష్యం పూర్తి చేస్తాం: ఎంపీడీవో శ్రీనివాసరావు
- పండ్లు, పూలమొక్కలు నాటాలంటున్న ప్రజలు



మొక్కలు నాటుతున్న అధికారులు, కూలీలు

పర్యావరణ పరిరక్షణ, అటవీసంపద పెంచేందు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవానికి అధికారులు అంతా సిద్ధం చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో పెంచిన మొక్కలను నాటేందుకు ఇప్పటికే గుంతలు తీసి సిద్ధం చేశారు. కాగా రహదారుల పక్కన పండ్లు, పూలమొక్కలను నాటాలని ప్రజలు కోరుతున్నారు.

- నవతెలంగాణ- వీపనగండ్ల

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అటవీ సంపద పెంచేందు కోసం హరితహారంహారం కార్యక్రమం చేట్టి ప్రతి ఏటా రహదారులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పాఠశాలలు, కార్యాల యాల ఆవరణలో మొక్కలు నాటారు. అవి కొన్ని ప్రాంతాల్లో ఏపుగా పెరుగగా కొన్ని ప్రాంతాల్లో అధికారుల నిర్లక్ష్యంతో కనుమరగయ్యాయి. మొక్కలు నాటే కార్యక్రమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం అని పేరుపెట్టగా.. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వన మహోత్సవంగా నామకరణం చేసింది.

వన మహోత్సవం కార్యక్రమంలో నాటేందుకు అవసరమైన మొక్కలను ఇప్పటికే గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేశారు. వాటిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో మండల అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం కొంత వర్షాలు కురువడంతో గ్రామాల్లోని రోడ్ల పక్కన, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు, గుట్టల్లో మొక్కలు నాటేందుకు సంబంధిత అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వీపనగండ్ల మండ లంలో సుమారు లక్ష మొక్కలు పెంచాలనే లక్ష్యం ఉండ గా అందుకుగాను మొత్తం 14 గ్రామపంచాయతీల్లో నర్సరీ లను ఏర్పాటు చేసి మొక్కల పెంపకం చేపట్టారు. వాటిల్లో నీడనిచ్చే, పూల మొక్కలు, జామా, నిమ్మ, ఖర్జూర, చింత, టేకు వంటి పలు రకాల మొక్కలు ఉన్నాయి. ఒక నర్సరీలో సుమారు 3,000 నుంచి 5,000 వరకు మొక్కలు పెంచు తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీల చేత సుమారు 30,000 గుంతలు తీయించారు. ఇప్పటికే వీపనగండ్ల, గోవర్ధనగిరి తదితర గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇంకా వర్షాలు అధికంగా కురిస్తే మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయడంతో పాటు ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. కాగా వన మహోత్సవంలో గ్రామాల్లో రోడ్లప్రక్కన పండ్లు, పూల మొక్కలు నాటితే ఉపయుక్తంగా ఉంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్యానికి అనుగుణంగా ఏర్పాట్లు



తొలకరి వర్షాలు కురుస్తుం డడంతో మొక్కలు నాటేందుకు లక్ష్యానికి అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అన్ని గ్రామ పంచాయతీల్లో నర్సరీల్లో అన్ని రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. ఈనెల చివరివరకు మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి అవుతుంది.

- శ్రీనివాసరావు, ఎంపీడీవో

పండ్ల మొక్కలు నాటాలి



గ్రామాల్లో రోడ్ల ప్రక్కన, ప్రభుత్వ స్థలాలలో ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు నాటితే ఉపయోగ ముంటుంది. రైతుల కూడా పండ్ల మొక్కలు ఇస్తే పొలం గట్లపై నాటి సంరక్షించేలా అవగాహన కల్పిస్తే వారికి ఆర్థికంగా కొంత లాభముంటుంది.

- రామకృష్ణ , వల్లభాపురం గ్రామం

అధికారులు పర్యవేక్షించాలి



మండలంలో ఆ గ్రామాలలో మొక్కలు నాటేటప్పుడు అధికారులు శ్రద్ధ తీసుకొని లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటుతారు. తీరా మొక్కలు నాటినాక కొంత నిర్లక్ష్యం వల్ల క్షేత్రస్థాయిలో మొక్కలు ఎండి పోవడం జరుగుతుంది. నాటిన మొక్కలకు కంచ ఏర్పాటు చేసి మొక్కలను సంరక్షించాలి

-వి.కృష్ణయ్య
వ్యవసాయ, కార్మిక సంఘం మండల అధ్యక్షుడు

జీవో నెంబర్ 10ని రద్దు చేయాలి

- అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలి
- యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
- అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నవతెలంగాణ-వనపర్తి

అంగన్‌వాడీలకు నష్టం కలిగించే జీవో నెంబర్ 10ను రద్దు చేయాలని, రిటైర్మెంట్ అయిన వారికి ప్రభుత్వం నుంచి లభించే బెనిఫిట్స్ అందజేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శారద, బి.నారాయణమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏం. రాజు, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో నలుగురు టీచర్లు, 71 మంది హెల్పర్లు మొత్తం 75 మంది రిటైర్మెంట్ అయ్యారని వీరు గత 37 సంవత్సరాలుగా నిర్వహించారన్నారు. వారిని జూలై 1 నుంచి 65 ఏళ్లు దాటిన వారందరినీ వీధులకు రావద్దని డిడబ్ల్యూ ఆదేశాలు జారీ చేయడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 10 తీసుకొస్తే దానికి వ్యతిరేకంగా గత ప్రభుత్వం హయాంలో 24 రోజులు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. దాంతో గత ప్రభుత్వం జీవో నెంబరు 10ని రద్దు చేస్తామని, కొత్త జీవో ఇస్తామని, అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు ఇస్తామని, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని తదితర సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించినట్లు గుర్తు చేశారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాత జీవోను పునరుద్దరిస్తూ టీచర్‌కు రూ.లక్ష, హెల్పర్‌కు 50వేలు ఇచ్చేందుకు సిద్ధమైందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయగా ఐసిడిఎస్ మంత్రి సీతక్క రూ. రెండు లక్షలు టీచర్‌కు, లక్ష రూపాయలు హెల్పర్‌కు ఇస్తామని ఫైల్‌పై సంతకం చేస్తామని ఆశపెట్టారన్నారు. కానీ టీచర్‌కు లక్ష, హెల్పర్‌కు రూ.50వేలు ఇవ్వడం అన్యాయమన్నారు. జీవో నెంబర్ 10ని రద్దు చేసి టీచర్‌కు రెండు లక్షలు, హెల్పర్‌కు లక్ష రూపాయలు రిటర్మెంట్ ఇవ్వాలన్నారు. చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగం నుంచి రిటైర్మెంట్ అయినా వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏవోకు, డీడబ్ల్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు జి .జ్యోతి, రాణి, లక్ష్మి, సంధ్యారాణి, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేయొద్దు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ -వనపర్తి

భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీకి ఆయన లేఖ రాశారు అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పినట్టుగా పార్టీ మారిన ఎమ్మెల్యేతో రాజీనామా చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. 2014నుండి 2018వరకు అధికారంలో ఉన్నప్పుడు ఇరు రాష్ట్రాల విభజన చట్టాలలోని అంశాలు పరిష్కారానికి చొరవ చూపని చంద్రబాబు నేడు శిష్యుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే విభజన అంశాలు గుర్తుకు వచ్చి తెలంగాణకు రావడం వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. పరోక్షంగా తెలంగాణను పాలించడానికి వేస్తున్న అడుగులు అని, తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యతిరేక శక్తులు ఏకమై బీఆర్ఎస్‌అధినేత కేసీఆర్ గుర్తులు చెరిపేయాలన్న కుట్ర జరుగుతుందని అన్నారు.

ప్రజా సేవకు విరమణ ఉండదు

- మాజీ ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ -మదనాపురం

ప్రజా సేవలో ప్రజా ప్రతినిదులకు విరమణ ఉండదని దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామ ఫంక్షన్ హాల్లో శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్, మండల మాజీ వైస్ ఎంపీపీ యాదమ్మ గోపాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మాజీ ఎంపీటీసీలు కావలి రాములు, సరస్వతీ రాంచందర్‌కు సన్మాన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల ముఖ్య అతిథిగా హాజరై వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేటికీ బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలే అమలు అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు రాం నారాయణ,చుక్క శివశంకర్, కురుమూర్తి, శ్రావణి,ఆంజనేయులు, అరుణరమేష్, శ్రీనివాసులు, నాయకులు, యువకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమతావాది బాబు జగ్జీవన్ రామ్

- ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్

నవతెలంగాణ- వనపర్తి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిమ్న కులాలకు సామాజిక న్యాయం కోసం కృషి చేసిన యోధుడు సమతావాది డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో శనివారం టీజేఏసీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజారాంప్రకాష్ మాట్లాడుతూ కుల, మత రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత జగ్జీవన్‌రావమ్ అని కొనియాడారు. జగ్జీవన్ రామ్ చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ఇప్పటికైనా ఆయనకు భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజుగిరి రాజాచారి, కవి శ్రేష్ఠుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, మైనార్టీ సంఘం జిల్లా నాయకుడు బాలేమియా, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, దళిత సంఘాల నాయకుడు గంధం శరవంద, విద్యార్థులు పాల్గొన్నారు.



వనపర్తిలో నివాళులర్పిస్తున్న జేఏసీ నాయకులు

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివళి

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శనివారం జగ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల వద్ద ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకుడు అద్యపాగ లక్ష్మణ్, కృష్ణ, జగ్జీవన్ రావు సంఘం అధ్యక్షుడు జానకి రాములు, శ్రీనివాసులు, విష్ణు వర్ధన్ రెడ్డి, బోరెల్లి రాము, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

రసాభాసగా పెబ్బేర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- నిధుల వినియోగంపై కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆందోళన

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభా సగా కొనసాగింది. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి అధ్యక్షతన కౌన్సిల్ సమా వేశం నిర్వహించారు. సమావేశంలో పట్టణంలో చేసిన అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై చర్చి స్తుండగా కాంగ్రెస్ కౌన్సిలర్లు మంద అక్కమ్మ, ఎల్ల స్వామి, సువర్ణ వెంకట్ రాములు, అభ్యంతరం చెబు తూ నేలపై కూర్చొని నిరసన తెలిపారు. సమా వేశంలో వారు లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పకపోవడంతో సమావేశాన్ని బహిష్కరించి బయ టికి వచ్చిన కౌన్సిలర్లు మీడియాతో మాట్లాడారు. పట్టణంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు రూ.20 లక్షలు, బ్లీచింగ్ పౌడర్కు రూ.24 లక్షలు బిల్లులు వేశారని చెప్పారు. ఒక మోటారు రిపేరు చేస్తే సంవత్సరం పాటు నడుస్తుంది కాని వీళ్లు 8 నెల ల్లోనే 6 సార్లు రిపేర్లు చేసినట్లు పాలకవర్గం బిల్లులు తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ ఆదిశేషును ప్రశ్నించగా తనకేమి తెలియదని, ఇదొక్కటే కాదు ఏది అడిగినా ఏమీ తెలియదని చెప్పే ఈ అధికారి అవసరం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బిల్లుల విషయమై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పాలకవర్గం అడ్డగోలుగా బిల్లులు చేసుకొని అభివృద్ధికి తూట్లు పొడిచారని విమర్శించారు. తమ వార్డుల్లో సమస్యలను అభివృద్ధి పనులను చేపట్టకుం డా అనుకూలంగా ఉన్న వారి వార్డుల్లో పనులు చేస్తున్నారని వారు విమర్శించారు. పనుల తీర్మానాలు చేసేటప్పుడు తమ అభిప్రాయాలు తీసుకోవడం లేదని వారు ఆరోపించారు. అందుకే కౌన్సిల్ సమా వేశాన్ని బహిష్కరించినట్లు వారు విలేకరులకు వెల్ల డించారు. అనంతరం కౌన్సిల్ సమావేశాన్ని మున్సి పల్ పాలకవర్గం కొనసాగించారు. సమావేశంలో చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయితోపాటు, వైస్ చైర్మన్ కర్రే స్వామి, కమిషనర్ ఆదిశేషు, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, పార్వతి మహేందర్ గౌడ్, మేకల సుమతీ ఎల్లయ్య పద్మా వేణు, అశ్విని సత్యనారాయణ, గోపి బాబు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థంగా సేవలందించాలి

- మాజీ జెడ్పీటీసీ మహానంది కృష్ణయ్య యాదవ్

నవతెలంగాణ - మదనాపురం

ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తే తగిన గుర్తించు ఉంటుందని మాజీ జెడ్పీటీసీ మహానంది కృష్ణయ్య యాదవ్ అన్నారు. శనివారం నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆశీర్వదంతో గత 20 ఏండ్లుగా రాజకీయంలో కొనసాగుతూ వస్తున్నానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆల సూచన మేరకు జెడ్పీటిసిగా గెలుపొంది మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను అందించానన్నారు.

21న జిల్లా స్టడీ సర్కిల్ సమావేశం

వనపర్తి : వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా స్టడీ సర్కిల్‌ను ఈ నెల 21న కొత్తకోట మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి యం.డి.జబ్బార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే జిల్లా స్టడీ సర్కిల్‌కు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, పూర్తి కాలం, పార్ట్ టైం కార్యకర్తలు, ప్రజా సంఘాల జిల్లా ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు హాజరు కావాలని కోరారు. "విప్లవ సారథి లెనిన్" జీవితం, కృషి పుస్తకంపై చర్చ ఉంటుందన్నారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ హాజరవుతారని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెబ్బేరు : అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తాసీల్దార్ కార్యాలయ అధికారులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం రేచింతల వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు జిల్లా ఉన్నత అధికారుల సమాచారం మేరకు నాయబ్ తాసీల్దార్ లక్ష్మీకాంత్ తో పాటు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది రాంపురం సమీపంలో టాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | జులై 07, 2024 | www.navatelangana.com

11, 12న క్రీడా పాఠశాలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్రంలో గల వివిధ క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కొరకు రాష్ట్రస్థాయి ఎంపికలు ఈ నెల 11, 12వ తేదీలలో హాకీంపేట్‌లోని తెలంగాణ గవర్నమెంట్ స్పోర్ట్స్ స్కూల్, హైద్రాబాద్‌లో నిర్వహిస్తారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనుటకు నాగర్‌కర్నూల్ జిల్లా నుండి 26 మంది విద్యార్థులను (10మంది బాలికలు, 16 మంది బాలురు)లను ఎంపిక చేశారు. ఎంపికైన వారు ఈ నెల 11న మధ్యాహ్నం 1గంటల వరకు తెలంగాణ గవర్నమెంట్ స్పోర్ట్స్ స్కూల్, హాకీంపేట, శామీర్‌పేట్ మండలం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నందు హాజరు కావలేను. ఈ ఎంపికలలో పాల్గొనేవారు వారి ఆధార్ కార్డ్, స్టడీ సర్టిఫికెట్ (ప్రస్తుత పాఠశాల నుండి), జనన ధృవీకరణ పత్రం (MRO/Municipality), 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, కమ్యూనిటీ సర్టిఫికెట్(కులం), పది పాస్ పోర్టు సైజు ఫోటోలు ధృవపత్రాలు ఓరిజినల్, 2 జతల జిరాక్స్ కాపీలను తమ వెంటతీసుకొని హాజరు కావలెను. ఇతర పూర్తి వివరాలకు జిల్లా యువజన, క్రీడల శాఖ, కార్యలయంలో లేదా యం.జే.అమరేశ్వర్ రావు, జూనియర్ అసిస్టెంట్ 9059174909 వారిని సంప్రదించాలని తెలిపారు.

వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-ఉప్పునుంతల



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా అచ్చంపేట నల్లమల్ల ముద్దుబిడ్డ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ప్రకటించాలని మండలం సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కేశమోని శేఖర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. మన ప్రాంత వాసి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మంత్రి పదవి ప్రకటించాలని అభిప్రాయంవ్యక్తం చేశారు. ఎస్సీ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతంగా ఉన్న నల్లమల్లను అన్ని విధాలుగా అభివృద్ధి వైపు అడుగులు వెయ్యొచ్చని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నట్లు శేఖర్ గౌడ్ కోరారు.

కాంగ్రెస్ ఖాతాలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్

- ప్రమాణ స్వీకారం చేసిన శ్రీనివాసులు



నవతెలంగాణ-అచ్చంపేట

టిఆర్ఎస్ పార్టీకి చెందిన నరసింహ గౌడ్ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం. అచ్చంపేట ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపొందడం జరిగింది. దీంతో ప్రజాప్రతినిధులలో రాజకీయ నాయకుల్లో అనేక మార్పులు వచ్చాయి. కాంగ్రెస్ కౌన్సిలర్లు మునిసిపల్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గత నెల 12న అవిశ్వాస తీర్మానంలో 16 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో ఎన్నికల ఆదేశాల మేరకు శనివారం అచ్చంపేట ఆర్డీఓ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. చైర్మన్ గా గార్లపాటి శ్రీనివాసులు ఎన్నుకున్నారు. దీంతో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ ఖాతాలో పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లను అభినందించారు.

'డీఎస్సీ పరీక్షలు వాయిదా వెయ్యండి'

నవ తెలంగాణ-కందనూలు

డీఎస్సీ పరీక్షలు వాయిదా వేసి అక్టోబర్‌లో నిర్వహించాలని శనివారం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం ముందు డీఎస్సీ అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కుంభం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షల సిలబస్ పరిధి చాలా పెంచారని పరీక్షలకు సిద్ధం కావడానికి ఈ సమయం సరిపోదన్నారు. టెట్ ఫలితాలు జూన్ 12న విడుదల చేశారు. ఈ టెట్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి సమయం కేవలం 25 రోజులు మాత్రమే ఉంది. ఈ 25 రోజులలో డీఎస్సీకి ఎలా సన్నద్ధం కావాలో తెలియక మానసికంగా ఆవేదనకు గురవుతున్నారన్నారు. టెట్ పరీక్షలలో అర్హత సాధించిన అభ్యర్థులకు కనీసం 3 నెలల సమయం ఇవ్వకుండా ప్రభుత్వం జూలై 18న డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తామనడం చాలా బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగులు ఎంతో శ్రమించారని, కానీ నిరుద్యోగుల సమస్యను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే కాలంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కి పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డీఎస్సీ పరీక్షలను అక్టోబర్‌లో నిర్వహించాలన్నారు. లేకుంటే నిరుద్యోగుల ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త సంజయ్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీకాంత్, కోశాధికారి వడ్డేమాన్ శ్రీకాంత్, ప్రతాప్ రెడ్డి, కరుణాకర్, నరేందర్, శిరీష, అనిత, మానస, ఉస్మాన్, సురేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

స్ప్రింగ్ సీజన్ కింద దరఖాస్తుల ఆహ్వానం

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ

కందనూలు : 2024 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ సంక్షేమ శాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనారిటీస్ విద్యర్తులకు (ముస్లిం, క్రిస్టియస్, సిఖ్, జైన, బుద్దిస్ట్, పారసీ) ముఖ్యమంత్రి విదేశీ విద్యాపథకం (సీఎం ఓవర్సిస్ స్కాలర్ షిప్ పథకం స్ప్రింగ్ సీజన్) క్రింద దరఖాస్తులు ఆహ్వానించనైనది. డిగ్రీ(ఇంజనీరింగ్)లో 60శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యా అభ్యసించదలచిన వారు, పీజీలో 60శాతం మార్కులు వచ్చి పీహెచ్‌డీ చేయాలనుకునే వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. ఈ పథకం ద్వారా లబ్ది పొందగోరే విద్యార్థులు స్ప్రింగ్ సీజన్ 2024 (జనవరి1 నుంచి జులై 31) వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలన్నారు. అర్హత ఉన్న విద్యార్థులు ధ్రువపత్రాలతో ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు జూలై 8 నుంచి ఆగస్టు 7 సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న ధ్రువపత్రాలు అన్నీ గెజిటెడ్ అధికారి సంతకం చేయించి ఈపాస్ ఐ.డి. యుక్తంగా ఆగస్టు 20 సాయంత్రం 5గంటల లోగా నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరు కార్యాలయంలోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం (రూమ్ నం. 5-25)లో సమర్పించాలని తెలిపారు. ఈ పథకం కొరకు దరఖాస్తులు చేయుటకు, అర్హతలు, ఇతర వివరాలకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ అడ్రస్ www.telanganaepass. CER. gov.in ను సంప్రదించాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

దేశంలో కులం నిర్మూలన జరగాలి

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ డిమాండ్
- ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-అచ్చంపేట



సమాజంలో నిచ్చెన మెట్ల వ్యవస్థ నిమ్న జాతులను అణిచివేయుటకు ఆయుధంగా ఉన్న మనుధర్మ శాస్త్రం కుల సమస్య దేశంలో నిర్మూలన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ అన్నారు. కేవీపీఎస్ నాగర్‌కర్నూల్ జిల్లాస్థాయి సామాజిక శిక్షణా తరగతుల శనివారం అచ్చంపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కల ప్రకారంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశంలో 6,486 కులాలు, 28వేల ఉపకులాలు ఉన్నాయన్నారు. తరతరాలుగా మనస్మృతి మను ధర్మ శాస్త్రం ఆధారంగా మనిషిని మనిషిగా చూసే పరిస్థితి లేదన్నారు. కులం పేరా దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత రాజ్యాంగాన్ని తొలగిస్తామని మన ధర్మ శాస్త్రాన్ని తీసుకొస్తామని చెబుతూనే దళిత, గిరిజన ప్రజలపైన దాడులు చేసి హత్యలు, అత్యాచారాలు చేసిన వాళ్లను దండలేసి ఊరేగింపులు చేస్తున్నారని ఆరోపించారు. కులోన్మాద భావజాలం గల ఆర్ఎస్ఎస్ మూలాలు ఇంతవరకు వ్యాప్తి చెందాయో గమనించవచ్చన్నారు. నేడు విద్య, వైద్యం పేదలకు అందడం లేదని, సంక్షేమ రంగాలపైన బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని విమర్శించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ ఫలాలను ప్రతి పౌరుడు అందుకునే నిజమైన రోజు రావాలంటే దేశంలో కుల వ్యవస్థ నిర్మూలించబడాలన్నారు. రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, విదేశీ విద్యా నిధి, పథకం ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల దళిత గిరిజనులపైన దాడులు పెరిగాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ సమస్యలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. హాస్టల్ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి ఉద్యమాల నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకంటే ముందుగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు, కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ మల్లేష్, రైతు సంఘం జిల్లా నాయకులు దేశనాయక్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు, రాజు, బంగారయ్య, సత్యనారాయణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిసలు కావద్దు

- జిల్లా జడ్జి రాజేష్ బాబు

నవతెలంగాణ-కందనూలు



యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి డి.రాజేష్ బాబు అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా నాగర్‌కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతలభారిన పడతారన్నారు. యువత తమ జీవితాన్ని చేతులారా నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాలు వాడే వాళ్లలో తీవ్ర దుష్ప్రభావాలు చూపుతాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యం కోసం కెరియర్ చదువుపై మాత్రమే దృష్టి సారించాలని, తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు మసులుకోవాలన్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్-1985 పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని కఠినశిక్షలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి పొందాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అలవాటుతో విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాలను అలవాటు చేస్తే ముఠాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. అలాంటి వాటిని అరికట్టేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఒక విద్యార్థి మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఆ కుటుంబం మొత్తం నరక యాతన అనుభవించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ శర్మ, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాలికలకు రక్షణ షీ-టీం అవగాహన

నవతెలంగాణ-బిజినేపల్లి

జడ్పీహెచ్ఎస్ బాలికల హై స్కూల్ వట్టెం బిజినపల్లి మండలంలో షీ-టీం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీ-టీం ఇన్‌ఛార్జ్ విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికలకు మహిళలకు తెలిసిన వారి ద్వారానే ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారని జాగ్రత్తగా ఉండాలన్నారు. అన్యాయానికి గురైనప్పుడు భయపడద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. ఫోన్ నెం.8712657676 లేదా 100 నంబర్‌కు ఫోన్ చేస్తే నిందితుల పై చర్యలు తీసుకుంటామన్నారు. బాలికలకు భద్రతాపరంగా పలు అంశాల గురించి చట్టాలపై అవగాహన కల్పించారు. భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ బాలికలకు ఫోక్సో చట్టం అమలు, బాలికల చదువులు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, తిరుపతయ్య షీ-టీం మెంబెర్ వెంకటయ్య పాల్గొన్నారు.

జూనోటిక్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి.రమేష్

నవతెలంగాణ-కందనూలు



జూనోటిక్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి.రమేష్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ ప్రాంతీయ పశు వైద్యశాలలో ప్రపంచ జూనోసిస్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1885 జులై 6న ఫ్రెంచ్ జీవశాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ రేబీస్ టీకాను తయారుచేసి విజయవంతంగా ఒక బాలునికి టీకా చేసి ఆ బాలుడిని కాపాడాడు. ఆ దినాన్ని ప్రపంచ జూనోసిస్ డే గా ప్రతిఏటా నిర్వహిస్తున్నారు. భూగోళం మీద మానవులతో పాటు అనేక రకాల జంతువులు పక్షులు నివసిస్తూ ఉంటాయి. వీటిలో అనేక వ్యాధులు మనుషుల నుండి జంతువులకు, జంతువుల నుండి మనుషులకు వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఈ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. వీటిపై అవగాహన కోసమే జూనోసిస్ డే నిర్వహించారు. వీటిలో ముఖ్యమైనవి రేబీస్ వ్యాధి (కుక్క కాటు) ప్రతి సంవత్సరం మన దేశంలో సుమారు 30వేల మంది మనుషులు చనిపోతున్నారు. దీనికి అవగాహన లేమి కూడా ఒక కారణం. రేబీస్ వ్యాధికి చికిత్స లేదు. కావున అన్ని పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు టీకాలు వేయించుకోవాలి. పెంపుడు కుక్కల యజమానులు, జంతు ప్రేమికులు కూడా టీకాలు వేయించుకోవాలి. కుక్క కాటు సంభవించినట్టయితే మనుషులు గాని జంతువులకు గాని టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలి. బ్రూసల్లోసిస్‌జి, మెదడు వాపు, టీనియాసిస్ (బద్దె పురుగులు), క్షయ వ్యాధి (ట్యూబర్క్యులోసిస్) ఇలాంటి అనేక రకాల వ్యాధులు మనుషుల నుండి జంతువులకు జంతువుల నుండి మనుషులకు సోకే అవకాశాలున్నాయి. ప్రతి ఒక్కరూ ఈ వ్యాధుల గురించి అవగాహన పొంది తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ లాల్ మాట్లాడుతూ రేబీస్ టీకాలను కుక్కల పెంపకం దారులు, జంతు ప్రేమికులు అందరు వేసుకోవాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రేబీస్ టీకాలు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా ఈ టీకాలు వేయించుకోవచ్చన్నారు. 120 కుక్కలకు టీకాలు వేశారు. అలాగే జంతు ప్రేమికులు 46 మంది టీకాలు చేయించుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవళిక, డా.కృష్ణ మోహన్, డాక్టర్ జ్ఞానశేఖర్, డాక్టర్ కల్పన, జీవిత, భాను కిరణ్, శివరాజ్, శ్రావణి, సిబ్బంది ఉన్నారు.

ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు జెఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జమ్ముల సతీష్ రెడ్డి ప్రాథమిక పాఠశాల చదువుతున్న విద్యార్థులకు లైన్స్ క్లబ్ ప్రోత్సాహంతో జెఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా త్వరలో జీఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీర్వాణి, ఉపాధ్యాయులు సంగీతారాణి, మనీషా, సుష్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాంత కుమార్, జి.మధుసూదన్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ తాలూకా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్ఐసి ఏజెంట్ జంగిరెడ్డి, వి.ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

- ఎంఈఓ ఎస్.చంద్రుడు నాయక్

నవతెలంగాణ-తెలకపల్లి

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని మండల విద్యాధికారి ఎస్.చంద్రుడు నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మల్లికార్జున్(జీవశాస్త్రం), లక్ష్మీనర సింహారెడ్డి(తెలుగు), నరసింహులు(గణితం), తేజ (గణితం), రమాదేవి (గణితం), రంజిత్(హిందీ), మధుసూదన్ (జీవశాస్త్రం), బాలయ్య(పీడీ) గౌరెడ్డిపల్లిలోని పాఠశాల నుండి బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



'ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్య తీసుకోవాలి'

నవతెలంగాణ-బిజినేపల్లి



మండల పరిధిలోని నంది వడ్డెమాన్ గ్రామంలో పని చేస్తున్న కూలీలు శనివారం రోజు మండల అభివృద్ధి అధికారి జీ.కథలప్పకు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజువారీగా కూలీ పని చేయడం వల్ల మాకు మస్టర్లు సరిపడా హాజరు వేయడం లేదని, కూలికి రానివాళ్ళ పేర్ల మీద మస్టర్లులో హాజరు వేస్తున్నారన్నారు. మేము చేసిన కూలీలు డబ్బులు సరిగా రావడం లేదని అడిగితే మాపై దురుసుగా ప్రవర్తించారన్నారు. మీరు నేను చెప్పినట్లు వింటేనే కూలీలు పెట్టుకుంటా కానీ మీ ఇష్టం వచ్చినట్టు చేస్తే మీకు పని కల్పించనని ఆయన కూలీలను హెచ్చరించారన్నారు. దీనివల్ల పనికిరాని వాళ్ల పేర్లు మాస్టర్లో వేయడం వల్ల మేము చేసినటువంటి పనిలో వాళ్లకు డబ్బులు పోవడం వల్ల మాకు చాలా నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో జేసీబీతో సంపు గుంతలు తీయించారు. కానీ అది రైతు తన సొంత డబ్బులతో తీసుకుంటే దానికి కూడా ఉపాధి హామీలు పనిచేసినట్లు మాస్టర్ వేసి ఆ రైతుతో కుమ్మక్కై డబ్బులు స్వాహా చేసినట్లు కూలీలు ఆరోపించారు. ఇలా మండలంలోని అన్ని గ్రామాలలో ఇదేతంగం నడుస్తుంది. కానీ అధికారులు ఎక్కడ పర్యవేక్షణ చేయడం లేదు. ఇదే అలుసుగా ఫీల్డ్‌లో ఉన్నటువంటి వారిని అలుసుగా తీసుకొని వారు ఇష్టానుసారంగా మస్టర్లు రాసుకుంటూ ప్రజా ధనాన్ని దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు కూలీలు వాపుతున్నారు. ఇప్పటికైనా వీటికి సంబంధించిన అధికారులు పర్యవేక్షిస్తే ఈ అవినీతిని అడ్డుకట్ట వేయవచ్చని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ కూలీలు పర్వతాలు, నిరంజన్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్స్‌గా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి.ఆంజనేయులు

నవతెలంగాణ-వంగూరు



స్కీమ్ వర్కర్స్‌గా పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీఐటీయూ విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను పనిచేస్తున్న అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశ తదితర సంఘాల కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సమస్య తరబడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కనీస వేతనాలకు నోచుకోక ఆర్థిక ఇబ్బందులతో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతన రూ.26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.2లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని జీవో నెంబర్ 10ని ఉపసంహరించుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకే రకమైన దుస్తులు అందజేయాలన్నారు. ఉచితంగా వంట కోసం సిలిండర్లు ఇవ్వాలని, వంట గదిలో నిర్మించాలని, ఐడెంటి కార్డులు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రతినెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జులై 10న డిమాండ్స్ డే సందర్భంగా కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాకు కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బండపల్లి శివరాములు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ మండల ప్రధాన కార్యదర్శి శిరీష, లక్ష్మమ్మ, అరుణమ్మ, వివోఏలా సంఘం మండల ప్రధాన కార్యదర్శి బి.రామస్వామి, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం మండల నాయకులు తిరుపతయ్య, చంద్రకళ, పద్మ, శ్యామల, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం మండల అధ్యక్షుడు బ్రహ్మాచారి, నాయకులు శ్రీనయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు బాల నారాయణ, లింగమయ్య, కార్మికులు పాల్గొన్నారు.

అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

జిల్లాలో ఉన్న వయోజనులందరికీ న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్సు హాలు నందు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 15ఏళ్ల పైబడిన యువజనులందరికీ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, బేసిక్ ఎడ్యుకేషన్, క్రిటికల్ స్కిల్స్, కంటిన్యూ ఎడ్యుకేషన్ అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. 2022 నుండి 2027 వరకు కనీసం 5 కోట్ల మందిని అక్షరాస్యులను చేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వాలంటీర్లను లబ్దిదారులను ఎంపిక చేసి వాలంటీర్లుగా పాఠశాల, కళాశాల, విద్యార్థులు, గ్రామంలో చదువుకున్న యువతీ, యువకులను ఎంపిక చేసుకుంటారని తెలిపారు. ఎంపికైన లబ్దిదారులకు అనుకూలమైన సమయంలో విద్యను అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. చదువుకోడానికి అవసరమైన బోధనా అభ్యాసన సామాగ్రి పూర్తిగా ఉచితంగా పంపిణి చేయబడుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఇందిర, సీపీఓ లక్ష్మన్, డీపీఓ వెంకట్ రెడ్డి, అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ అనిత, జిల్లా సెక్టోరియాల్ అధికారి హంపయ్య, ఎస్తేర్ రాణి, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



నవతెలంగాణ - మల్దకల్

మండలంలో ఉలిగేపల్లి 2002లో నియామకం కాబడి 2011 వరకు, తర్వాత పావనంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇప్పటివరకు 13ఏళ్లు మొత్తం ఎస్‌జీటీ ఉపాధ్యాయులుగా అంకితభావంతో 22ఏళ్లు మల్దకల్ మండలంలో బాధ్యతలు ఎంతో బాధ్యతయుతంగా నిర్వహించి మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడి అందరిలో మమేకమై 22ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ముగించుకొని నేడు సాధారణ బదిలీలలో భాగంగా మల్దకల్ మండలం నుంచి గద్వాల్ మండలం తెలుగోనిపల్లి పాఠశాలకు బదిలీ కాబడి మా మండలం నుంచి మా పాఠశాల నుంచి మా నుంచి వెళుతున్న లిమా మరిడి శ్రీకాంత్‌కు గ్రామ సర్పం చులు జయ రాములు, పెద్దపల్లి అజయ్, లక్ష్మన్న, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మండల విద్యాధికారి సురేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్, మండలంలోని జీహెచ్‌ఎంలు మనసాని రాజేందర్, మహేష్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, మిత్రులు శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలకడమైనది

గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-గట్టు

ఎమ్మెల్యే పార్టీలో చేరడంతో ముఖ్య మంత్రి సహకారంతో నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుంది. జాతీయ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు గట్టు హైదరాబాదు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషకరమని జాతీయ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు అన్నారు. అందరూ కలిసికట్టుగా మన నియోజకవర్గాన్ని మన ప్రాంతాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో, మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.

జగ్జీవన్ రామ్‌కు నివాళి



నవతెలంగాణ-గట్టు

మండలంలోని బల్గెర గ్రామంలో మాజీ ఉప ప్రధానమంత్రి మాజీ ఉప ప్రధాన మంత్రి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి బల్గెర ఏసన్న ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనగారిన వర్గాల సంక్షేమం కోసం, కృషి చేసిన ఏకైక నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బల్గెర ముక్కెరన్న మాదిగ, మాల్ పటేల్ రాజు గౌడు, కురువ భీమన్న, సామేలు, ఏబేలు అబ్రహాము, బాసు నరసింహులు, దానియేలు, మధు, భీమయ్య జార్జి, చిన్న సామేలు, సుదర్శన్, దిలీప్, ప్రభాకర్, ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

- నాణ్యమైన బియ్యం అందించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అదే విధంగా చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ జి.శివకుమార్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో డ్రాపౌట్స్ తగ్గించడం కోసం మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టారని, కానీ పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం నాణ్యంగా లేకపోవడం వల్ల ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారన్నారు . అన్నంలో తెల్లపురుగులు రావడం, ముద్దలు ముద్దలుగా కావడం జరుగుతుందన్నారు. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. చాలామంది విద్యార్థులు పాఠశాలలకు ఇంటి దగ్గర నుంచి భోజనం తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలు సైతం బియ్యం ఏ విధంగా వస్తే మేము అలాగే వండుతామని, అందులో మా తప్పేముందని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారుల దృష్టికి తీసుకెళ్లగా బియ్యం లాంగ్ స్టోరేజ్ వల్ల అటువంటి సమస్యలు వస్తున్నాయని పరిశీలించి బియ్యాన్ని మారుస్తామన్నారని తెలిపారు. స్థానిక విద్యాధికారులు ఎప్పటికప్పుడు బియ్యాన్ని పరిశీలించి నాణ్యంగా లేని బియ్యాన్ని వెనక్కి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సివిల్ సప్లై అధికారులు విద్యాధికారులు మధ్యాహ్న భోజన ఏజెన్సీలు సమన్వయంతో వ్యవహరించి ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం పరిశీలించి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు సంబంధించిన మెనూ కూడా సక్రమంగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శైలేష్ కుమార్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ డాక్టర్లే లేరు

- ఐద్వా నాయకురాలు కాకం దీప, మిద్దె చెన్నమ్మ

కోడేరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సేవలు అందించడానికి రెగ్యులర్ డాక్టర్లు లేరు. అంబడిపల్లిలో సేవలందిస్తున్న డాక్టర్ దశర థం డిప్యూటేషన్ పై ఇక్కడ సేవలందిస్తున్నారు. తీగల పల్లి సబ్ సెంటర్లో పల్లె దవాఖానలో పని చేయాల్సిన డాక్టర్ నరేష్ డిప్యూటేషన్‌పై ఇక్కడ వైద్య సేవలు అందిస్తున్నారు. ఒకే ఒక స్టాఫ్ నర్స్ ఉండడంతో ఆమెను రాత్రిపూట విధులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశారు. స్టాఫ్ నర్సులు లేకపోవడంతో ఆస్పత్రిలో ఏఎన్ఎంలతో పని చేయిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు సర్వే కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తే ఒక్క డాక్టర్ కూడా అందు బాటులో లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడ్డారని మిద్దె చెన్నమ్మ తెలిపారు. వారం రోజుల క్రితం ఉపాధి హామీ పథకం కోసం బొలెరో వాహనం పై గ్రామం నుండి వేరే ప్రాంతానికి వలస వెళ్తున్న కూలీలు ప్రమాదవశాత్తు బొలెరో బోల్తా పడి గాయాల పాలవగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధితు లకు వైద్య సేవలు అందించడానికి ఒక డాక్టర్ కూడా లేకపోవడంతో అంబు లెన్స్ ద్వారా జిల్లా కేంద్రానికి తరలించాల్సి వచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ డాక్టర్‌ను, సరిపడా స్టాఫ్ నర్సులతో పాటు మిగతా సిబ్బందిని నియమించి రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.



జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ బి.యం.సంతోష్



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి గా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జడ్పీ పాలక వర్గం పదవి కాలం పూర్తి కావడంతో కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, కలెక్టర్‌కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్‌లో ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ నర్సింగ రావు సంతకాలు చేయించి బాధ్యతలు అప్పగించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పరిచయం చేసుకొని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేశారు.

భరోసా కోసం నిరీక్షణ

- పెట్టుబడులకు డబ్బుల్లేక అధిక వడ్డీరేట్లతో వ్యవసాయం సాగు



నవ తెలంగాణ - ఉండవెల్లి

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడుల కోసం రైతు భరోసా కింద ఎకరానికి సంవత్సరంలో రూ.15వేలు అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఒక్కసారిగా కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. తీరా చూస్తే వానకాలం సమీపించింది. రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. పెట్టుబడుల కోసం ప్రభుత్వం అందించే సాయం కోసం నిరీక్షణతో ఎదురుచూస్తున్నారు. నేటికీ రైతు భరోసా కొలిక్కి రాకపోవడంతో రైతులు అసంతృప్తితో ఉన్నారు. గతేడాదిలో అనుకున్నంత కురవకపోవడంతో నష్టాలు సంభవించాయి. భూగర్భ జలాలు పడిపోయి ఎండాకాలంలో తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ ఏడాది ముందుగా వర్షాలు అడపదడప కురవడం వలన రైతులు విత్తనాలు విత్తుకొని సాగు చేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న, ఉల్లిగడ్డ, కందులు తదితర పంటలు సాగు చేశారు. ఈ నెలలో వర్షాలు కురుస్తున్న సమయానికి విత్తనాలు అందని పరిస్థితి ఏర్పడింది. రైతులు పెట్టుబడుల కోసం దళారును ఆశిస్తూ అధిక వడ్డీలతో అప్పులు చేసి వ్యవసాయం సాగు చేసే దుస్థితిని ఏర్పడింది. ఈ సంవత్సరం కూడా వాతావరణం అనుకూలించకపోతే కరువు సంభవిస్తదేమో అని భయంతో రైతులు దిగులు చెందుతున్నారు. ప్రభుత్వ సాయం అందిస్తే బాగుండని విత్తనాలు ఎరువులు కూలీల ఖర్చులకు ఆసరాగా రైతు భరోసా తోడ్పాటు అందిస్తుందని ఆశతో ఉన్నారు. నేటి



వర్షాధారమే వ్యవసాయానికి..

నడిగడ్డ ప్రాంతంలో ప్రాజెక్టులు ఉన్నా సాగునీటికి నోచుకోని దుస్థితి ఏర్పడింది. వర్షాలు కురవకపోవడంతో కృష్ణ, తుంగభద్ర నదిలో నీళ్లు లేకపోవడంతో ఇక్కడ వ్యవసాయం వర్షాధార మీదనే ఆధారపడే పరిస్థితి ఉంది. వాణిజ్య పంటలు సాగు చేస్తున్నప్పటికీ సాగునీరు నోచుకోక నష్టాలు సంబవిస్తాయి. జూన్ నెలలో వేసిన విత్తనాలు మొలకెత్తకపోవడం వలన మళ్లీ రెండోసారి విత్తుకునే దుస్థితి నేడు రైతులకు ఏర్పడింది.

కూడా భరోసా నిధులు విడుదల కాకపోవడంతో రైతులు సాగు కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి పెట్టుబడి సాయం వెంటనే రిలీజ్ చేయాలని వారు రైతులు కోరుతున్నారు.

మార్గదర్శకాల పేరుతో కాలయాపన..

రైతులకు పెట్టుబడి సాయం కింద రైతులకు రైతు భరోసా అందజేయాల్సి ఉండగ మార్గదర్శకాల పేరుతో కాలయాపన చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. రైతులకు సాగుచేసేందుకు చేతిలో చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో పెట్టుబడి కోసం అధిక వడ్డీతో అప్పులు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతు భరోసా ఇస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న సమయానికి వచ్చే దుస్థితి కనపడడం లేదని రైతులు అసంతృప్తి చెందుతున్నారు. ఇప్పటికీ ఖరీఫ్‌లో 40శాతం విస్తీర్ణం సాగైనట్లు అధికారులు వెల్లడించారు.

అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం..

రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు విమర్శలు ఉన్నాయి. వ్యవసాయం సాగు పైన ఎండాకాలంలో దుక్కులు దున్నుకొని పొలాన్ని లోతుగా దున్నుకోవాలి. భారీగా పడిన వర్షానికి విత్తనాలు ఎత్తుకునేందుకు అవకాశం ఉంటుంది. కానీ నేడు చిన్న సన్నగా రైతులు సాగు చేయడంలో అవగాహన లేకపోవడంతో అడబాపాటి వర్షానికి విత్తనాలు నాటి నష్టపోతున్నారు.

సేంద్రియ ఎరువు పైన అవగాహన లేకపోవడం..

రైతులు నేడు వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్న సేంద్రీయ ఎరువులు వాడకపోవడం వలన దిగుబడులు తగ్గి నష్టాలే సంభవిస్తున్నా. పూర్తిస్థాయిలో రైతులకు వ్యవసాయం పైన అవగాహన లేకపోవడంతో నేడు పెట్టిన పెట్టుబడులు కూడా రాని దుస్థితి నెలకొంది. ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సి ఉండగా నేటి కూడా ఇచ్చిన హామీలను అమలు పరచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైన విమర్శలు ఉన్నాయి.

నూతన చట్టాలపై అవగాహన : ఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నూతన నేరన్యాయ చట్టాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి నిరంతర అవగాహన కార్యక్రమాలు, నూతన చట్టాల ద్వారా మరింత వేగంగా కేసుల దర్యాప్తు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ టి.శ్రీనివాస రావు అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా దర్యాప్తు వేగవంతంగా చేయడంతో పాటు బాధితులకు సత్వరన్యాయం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నతస్థాయి అధికారుల వరకు అందరు సంపూర్ణ పరిజ్ఞానం, అవగహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా న్యాయ నిపుణులు పోలీస్ లీగల్ అడ్వైజర్ రిటైర్డ్ పీపీ ఈ.రాములు కొత్త చట్టాలపై పోలీస్ అధికారులకు, పోలీస్ స్టేషన్‌ల రైటర్లకు, సీసీటీఎన్ఎస్ రైటర్లకు, కోర్టు డ్యూటీ అధికారులకు, అవగాహన కల్పించారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వచ్చాయని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం నూతన చట్టాలలో కల్పించబడిందన్నారు. జిల్లా లోని అధికారులు, సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాలలోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండేందుకు ఇప్పటికే శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందనీ, అయినప్పటికీ న్యాయ నిపుణుల చేత అవసరమైనప్పుడు ఒరియెంటేషన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. నూతన సెక్షన్లను ప్రతి ఒక్కరూ కూలంకషంగా నేర్చుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ అమలులో ఉన్న విధానాలను పూర్తిగా నూతన చట్టాలుగా మార్చడం లేదని, ప్రస్తుత సమాజాన్ని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షల విధింపు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు పలు అంశాలను ఈ నూతన నేరన్యాయ చట్టాలలో మార్చడం జరిగిందని, ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, రైటర్స్ నూతన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసేక్రమంలో జాగ్రత్తగా ఉంటూ ఒకటికి రెండు సార్లు విశ్లేశించుకుంటూ ముందుకు వెళ్లాలని ఎస్పీ ఆదేశించారు. అనంతరం లీగల్ అడ్వైసర్ కొత్త చట్టాలలో వచ్చిన మార్పులను అధికారులకు, సిబ్బందికి వివరించడంతో పాటు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్, డీఎస్పీ సత్యనారాయణ, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సీఐలు భీమ్ కుమార్, రవిబాబు, సైబరు క్రైం సీఐ రాజు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, స్టేషన్ రైటర్‌లు, సీసీటీఎన్ఎస్ రైటర్స్‌లు, కోర్టు డ్యూటీ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

10న కార్మికుల కోరిక దినాన్ని జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి నరసింహ



నవతెలంగాణ - అయిజ

అయిజ మండల కమిటీ సమావేశం శనివారం సీఐటీయూ హమాలీ సంఘం ఆఫీసులో నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి వివి.నరసింహ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గత పదిహేనులుగా ఏవైతే ప్రైవేటుకరణ విధానాలను అమలు చేసిందో వాటినే మళ్లీ అమలు చేసేందుకు సిద్ధమైందన్నారు. దీనివల్ల రాబోయే రోజుల్లో కార్మికులు, ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఇప్పటికే నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరిందన్నారు. ఉపాధి అవకాశాలు సన్నగిల్లి ఎంప్లాయిమెంట్ లేకుండా పోయిందని మరోపక్క ధరలు పెరిగి సామాన్య ప్రజలు కార్మిక వర్గం తల్లడిల్లుతున్నారన్నారు. కనీస వేతనాలు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, కార్మిక వర్గానికి రక్షణ కవచం లాంటి చట్టాలను సైతం లేబర్ కోడలుగా మార్చిందని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టేందుకు సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి చట్టానికి తూట్లు పొడి చెందని అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత సంక్షేమ నిధి ఏర్పాటు చేయ లేకపోయిందన్నారు. దీనితోపాటు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతుందని రైళ్లు, ఓడరేవులు, బొగ్గు గనులు, విద్యుత్తు, విమానయానం, గనులు, టెలికం బ్యాంకులు ఇలా దేశంలోని సంపదను, దేశంలోని ఉన్నటువంటి స్వయం ప్రతిపత్తి గల సంస్థలను సైతం నీరుగారుస్తుందన్నారు. రాబోయే భవిష్యత్తులో ప్రజలు, కార్మికులు మేలుకొని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ దుర్మార్గమైన విధానాలను ఎండగట్టడానికి జులై 10న దేశవ్యాప్తంగా కార్మిక సంఘం పిలుపులో భాగంగా అయిజ మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు జరిగే కోరికల దినాన్ని మండలంలోని రైతులు ప్రజలు కార్మికులందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈశ్వర్, కమిటీ సభ్యులు రాజు, శంకర్ గౌడ్, తిరుమలేష్, వీరేష్, సవారి, తిమ్మప్ప పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలపై హత్య

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాంబాబు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తమిళనాడు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్‌ను దుండగులు హత్య చేయడం హేయమైన చర్య అని బీఎస్పీ గద్వాల జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులను పట్టుకుని విచారించి కఠిన శిక్షణ విధించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆర్మ్ స్ట్రాంగ్ చిత్రపటాలతో కూడిన ప్లకార్డ్‌లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మతపరమైన కుల వివక్షతో కూడిన హత్యలు ఎక్కువయ్యాయన్నారు. ప్రశ్నించే గొంతులపై, ప్రజాస్వామ్య వాదులపై హత్యలు దాడులు పెరిగి పోయాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటనలను పోలీస్ వ్యవస్థ నిస్పాక్షపాతంగా అణిచి వేయాలని, నేరస్తులు ఎంతటి వారైనా దుండగులు ఎవరైనా సరే చట్ట ప్రకారం అరెస్ట్ చేసి శిక్షించాలన్నారు. న్యాయ స్థానాలు ఇలాంటి దుర్గటన కేసులను వేగంగా విచారించి కఠిన శిక్షలు విధించాలన్నారు. ఇలాంటి దుర్ఘటనలలో రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తల ప్రమేయం ఉంటే వారిని జీవిత కాలం పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించి. ఆయా పార్టీల గుర్తింపును రద్దుచేయాలని డిమాండు చేశారు. అత్యున్నత స్థాయి జ్యుడీషియల్ అధికారిచే విచారణ చేపట్టి నేరస్తులకు జీవితకాల శిక్ష వేయాలన్నారు. క్రూరమైన నేరల్లో ఉన్న ఖైదీలకు ఎట్టి పరిస్థితుల్లో క్షమాభిక్ష పెట్టరాదు. (గుజరాత్ ఘటనలో బిల్కిస్ బానో కేసులో నేరస్తులకు క్షమా బిక్ష) అని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే శాంతి భద్రతలు కాపాడబడతాయన్నారు. కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఉపాధ్యక్షులు మణి కుమార్, గద్వాల జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, గద్వాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారి ఎస్.రాజు, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవరన్న, గద్వాల మండల నాయకులు సురేష్,మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి, నరేష్, బీసన్న,ఆకేపోగు నగేష్ లు పాల్గొన్నారు.

ర్యాగింగ్ భూతాన్ని తరిమికొడదాం : సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కళాశాలలో సీనియర్, జూనియర్ విద్యార్థులు సోదరభావంతో సహకరించుకోవాలని, అపరిపక్వ ఆలోచనలతో ర్యాగింగ్ పాల్పడితే చట్ట పరమైన శిక్షల కు గురవుతారని గద్వాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ గంటా కవితాదేవి హితవు పలికారు. శనివారం స్థానిక నది అగ్రహారం పీజీ సెంటర్‌లో జరిగిన రాగింగ్ ముప్పు నివారణ చర్యలు అనే అంశంపై ముఖ్య అతిధులుగా విచ్చేసి విద్యార్థులను జాగృతం చేస్తూ ప్రసంగించా రు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని, తద్వారా తాము చదివిన కళాశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలోని చెడు వ్యసనా లకు దూరంగా ఉండాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారి నర్సింహులు మాట్లా డుతూ మహిళలు, బాలల యొక్క సంరక్షణ సమ స్యల పరిష్కారం కోసం 1098కి ఫోన్ చేసి పరిష్కరించుకోవాలని పలు సామాజిక విషయాలపై విద్యా ర్థులకు అవగహన కల్పించడం జరిగింది. డా.చవ్వా వెంకట్ రెడ్డి పీజీ సెంటర్ గద్వాల ప్రిన్సిపల్ మాట్లా డుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని, కన్న తల్లిదండ్రులకు పాఠాలు చెప్పిన గురువులకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పీజీ కళాశాల అధ్యాపకులు బండరపల్లి అరవింద్, డాక్టర్ మంగ శగిరి శ్రీనివాసులు, మహేందర్, గోపీనాథ్, గణేష్, అభిజ్ఞ, రవిశేరిన్, రఫీ, ఆంజనేయులు, గట్టయ్య, లక్ష్మయ్య, రంగారెడ్డి, ఎల్.నవీన్ గౌడ్, వైష్ణవ వేణు గోపాల్, లక్ష్మణాచారి, ప్రేమ్‌కుమార్, విద్యార్థులు, విద్యార్థినీలు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కాలర్ షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

విదేశాలలో ఉన్నత చదువులు చదువుకునేందుకు మైనారిటీ విద్యార్థుల స్కాలర్షిప్‌కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1 నుంచి ఈ నెల 31 వరకు అడ్మిషన్ పొందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

అర్హులైన విద్యార్థులు ఏదైనా పీజీ కోర్సుకు సంబంధించి https://Telanganaepass.cgg.gov.in ఆన్‌లైన్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. దరఖాస్తు సమయంలో కుల, నివాస ధ్రువీకరణ పత్రం ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ మార్కుల మెమో ఇతర పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు స్కాలర్షిప్‌గా రూ.20 లక్షలుతో పాటు విమాన టికెట్ ఖర్చులు అందజేస్తామని తెలిపారు.

ఆగస్టు 7 వరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి యొక్క హార్డ్ కాపీలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం, గద్వాలలో ఆగస్టు 27 లోపు ఇవ్వవలెనని, ఇతర వివరాల కోసం ఫోన్ నెం.8099059007కు సంప్రదించగలరని తెలిపారు.

ధర్మన్న కుంట చెరువుల్లో మట్టిని మొరంను తొలగించాలి



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని ధర్మన్న కుంట చెరువులో కొందరు మట్టి మొరం వేశారని అట్టి మట్టి మొరంను తొలగించాలని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు టి వెంకటేష్ జిల్లా ఇరిగేషన్ అధికారులను కోరారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో వర్షాల నుండి వచ్చే నీళ్ల ధర్మన్న కుంటలో నిలవడం లేదన్నారు. రాబోయే రోజుల్లో మరికెల్లో మంచినీటి బోర్లలో సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు.అదేవిధంగా పశువులకు తాగడానికి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. వెంటనే జిల్లా ఇరిగేషన్ అధికారులు స్పందించి మరికల్ ధర్మన్నకుంట చెరువులో మొరమట్టిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల సీపీఐ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో మరికల్ ధర్మన్న కుంట చెరువు కింద ఉన్న రైతుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఉన్న ధర్మన్న కుంట చెరువులో వేసిన మట్టిమొరంను త్వరలోనే తీసివేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇరిగేషన్ శాఖ డీఈ కిరణ్ కుమార్ తెలిపారు. మరికల్ ధర్మన్న కుంట చెరువులో వేసిన వారికి త్వరలోనే నోటీసులను అందజేస్తామన్నారు

మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జీవరత్నం



నవ తెలంగాణ - ఊట్కూర్

ఉట్కూర్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా నారాయణపేట సిపిఓ జి జీవరత్నం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో తమ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందు బాటులో ఉండి సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయం అధికారులు సిబ్బంది ఆయన శాలువాతో సన్మానం చేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్,సూపర్‌డెండ్ కొండయ్య జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ సత్య ప్రకాష్ ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

10 నుంచి 4వ సెమిస్టర్ ప్రయోగ తరగతులు

నవతెలంగాణ -నారాయణపేట

అంబేద్కర్ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ రెండవ సంవత్సరం సైన్స్ చదువుతున్న విద్యార్థులకు సెమిస్టర్ 4వ ప్రయోగ తరగతులు జులై 10వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయోగ తరగతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల 30 నిమిషాల వరకు ఎంవీఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మహబూబ్ నగర్ నందు జరుగుతాయని తెలియజేశారు. హాజరయ్యే విద్యార్థులు ఫీజులకు సంబంధించిన రసీదులు తప్పక వెంట తీసుకరావాలని సూచించారు.

విదేశీ విద్యా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ నారాయణపేట

ముఖ్యమంత్రి విదేశీ విద్య ఉపకార వేతనాల పథకానికి అర్హులైన మైనారిటీ విద్యార్థులు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ రషీద్ శనివారం ఒక ప్రకటనలో తలిపారు. యుఎస్ఏ యూకే,ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ,సౌత్‌కొరియా, జపాన్, ఫ్రాన్స్,న్యూజిలాండ్ తదితర దేశాలలో విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్,పీహెచ్డీ కోర్సులు అభ్యసించడానికి ఉపకార వేతనం పొందే ందుకు అరత గల మైనార్టీ విద్యార్థులు వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.జూలై 8వ తేదీ నుండి ఆగస్టు 7వ తేదీ వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తులు చేసుకొని జిరాక్స్ కాపీలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

తాళం వేశారు.. గొళ్ళెం మరిచారు

నవతెలంగాణ- నారాయణపేట

జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్డు నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు ప్రమాదాలకు నెలవుగా మారింది. సంబంధిత అధికారులరా స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయండి. ప్రమాదాల వారి నుండి ప్రజలను కాపాడండి అంటూ మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. తలుపులు వేశారు గొళ్లెము మరిచారు. అన్న చందంగా మన అధికారులు సుభాష్ రోడ్డు నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు జరిపిన రోడ్డు వెడల్పు కార్యక్రమంలో డివైడర్లు బటర్ఫ్లై లైట్లు ఎంతో ఆర్భాటంగా వేసినప్పటికీ పై రోడ్డులో అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల పై నుండి కింది వరకు డివైడర్లకు రెండు వైపులా పాదాచారుల కొరకు దారులు ఏర్పాటు చేయకపోవడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి.వీటి విషయంలో సంబంధిత అధికారులకు ప్రజలు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ నిర్లక్ష్యం వహించడం అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. అంతేకాకుండా సుభాష్ రోడ్డు నుంచి సరాఫ్ బజార్,గాంధీ నగర్, సివిల్ లైన్, ఏరియా ఆస్పత్రిలో ద్విచక్ర వాహన దారులు అతివేగంగా ప్రయాణాలు చేయడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగా యన్నారు. మరెన్నో ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉన్నాయి. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే కొత్త జిల్లా కలెక్టర్, సంబంధిత రోడ్డు రవాణా శాఖ అధికారులు సత్వర చర్యలు తీసుకొని పై రోడ్లలో అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్లు వేయించి డివైడర్లకు రెండు వైపులా పాధాచారుల కొరకు ప్రత్యేకంగా రాకపోకలు కలిగించాలని ఇకనైనా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని నారాయణపేట పట్టణ ప్రజలు కోరుచున్నారని అన్నారు.

రేషన్ సరుకులను సకాలంలో అందించాలి



నవతెలంగాణ - అయిజ

ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ షాపుల ద్వారా వినియోగ దారులకు సకాలంలో సరుకు లను అందిం చాలని గద్వాల్ ఎన్సీ ర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మంగమ్మ అన్నారు. అయిజ మండల కేంద్రంలో శనివారం ఆమె ఆకస్మికంగా రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు షాప్ నెంబర్ 03 మేకల శీను, షాప్ నంబరు 07 షాలి పైల్వాన్, షాప్ నంబర్ 44 శాతం సుజాత, తుపత్రాల హన్మంతు గౌడ్, ఉత్తనూరు చంద్రశేఖర్ రెడ్డి, టీ టీ దొడ్డి నాగన్న గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేసి షాపులో ఉన్న స్టాక్ ను చెక్ చేశారు. మరి అంతే కాకుండా కార్డ్ హెూల్డర్స్ ను పిలిచి సక్రమముగా బియ్యం వేయించుకొండి బియ్యాన్ని బయట అమ్ముకోకండనా తెలిపారు. మరి అంతే కాకుండా బియ్యము లో కూడా ఫొరెక్స్ విటమిన్స్ ఉన్నాయన్నారు. వాటిని తినండి రక్తహీనత ను అరికట్టండి అని తెలియజేసింది మరి అంతే కాకుండా డీలర్ల య్నెక్క వెయింగ్ మిషన్ లలో తూకలను సరి చూసింది ఓపెనింగ్ బ్యాలెన్స్, డిస్ట్రిబ్యూషన్ చేసినది స్టాక్ వివరాలను కూడా క్షుణ్ణంగా పరిశీలించి ఏమాత్రం వ్యత్యాసం కనపడితే 6శాతం కేసులు చేస్తామని హెచ్చరించారు మరి అంతే కాకుండా సక్రమంగా సమయపాలన పాటించడని తెలిపారు. డీలర్లు కూడా స్టాక్ వచ్చిన వెంటనే పంపిణీ చేయండి లాస్ట్ డేట్ 15 వరకే ఉంది కనుక బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేయండి మరి అంతే కాకుండా చాలా మంది వ్యవసాయ పనులకు వెళుతుంటారు. కావున డీలర్లు షాపులను సకాలంలో తెరుచుకొని బియ్యాన్ని పంపిణీ చేయమని డీలర్ల కు సూచించారు.

మాకు న్యాయం చేయండి



- ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ - మరికల్

మాకు న్యాయం చేయాలంటూ వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులను కోరారు. మరికల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు భాగంలో డబ్బాలు ఉన్న వారు ఆదుకోవాలని వ్యాపారస్తులు శనివారం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగొంది వీరన్న లను కోరారు. వ్యాపారస్తులు మాట్లాడుతూ డబ్బాలు తొలగిస్తారని వేసుకున్న డబ్బాల కు అద్దె చెల్లించాలని అడుగుతున్నారని వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులతో మొరపెట్టుకున్నారు. సంవత్సరాల పాటుగా తాము డబ్బాలలో వ్యాపారం చేసుకుంటూ ఇక్కడ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. మాకున్యాయం చేయాలంటూ వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులను కోరారు. అందుకు కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యేలా చూస్తానని వ్యాపారస్తులకు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు పార్టీ అధ్యక్షులు బేలగొంది వీరన్న ,హరీష్ కుమార్, జంగిడి రవి, మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, పాల్గొన్నారు.

అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు..



నవతెలంగాణ నారాయణపేట

సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్కు ముందర శనివారం అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షలను ప్రారంభిం చారు.60 సంవత్సరాల పైబడిన అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్ లకు లక్ష రూపాయలు, జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరా హార దీక్షలను సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, జిల్లా ఉపాధ్యక్షులు జోషి ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 60 సంవత్సరాలు పైబడిన అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష, పెన్షన్ కూడా ఇస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని ఎన్నికలలో ఓడిపోవడంతో కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం చేత అంగన్వాడీల బతుకులు ఆగమ్య గోచర ంగా మారిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలను ఇబ్బందుల్లోకి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పునరాలోచించి అంగన్వాడీలను ఆదుకోవాలని కోరారు. లేనిచో రాబోయే కాలంలో కాంగ్రెస్‌కి అంగన్వాడీలు తగిన గుణపాఠం చెబుతా రని హెచ్చరించారు.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జోషి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువగా రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని చెప్పడం భావ్యం కాదని, ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వకు ండానే నిర్ధాక్షణ్యంగా వారి స్థానంలో కొత్తవారిని రిక్రూట్మెంట్ చేయడము పాత వారిని ఇంటికి పంపడము న్యాయం కాదని, దానిని నిరసిస్తూ జులై 5వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమం జరిగిందని,ఆరో తారీకు రాష్ట్ర వ్యా ప్తంగా రిలే నిరాహార దీక్షలు ప్రారంభమ య్యాయని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో బాలమ్మ, తిప్పమ్మ, నర్సింగమ్మ,తదితరు అంగన్వాడీలు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు : ఎస్పీ



నవతెలంగాణ నారాయణపేట

సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకట నలో తెలిపారు.అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, అధిక లాభాల కోసం ఆశ పడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండని తెలిపారు. ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపో కండి,మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధు మిత్రు లతో పెట్టు బడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపి ంచే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరి తమైనదని గ్రహించాలని ఎస్పీ సూచించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి, అది సైబర్ మోసం అని గ్రహించండని అన్నారు. ఆన్‌లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు.తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు. తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దని తెలిపారు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్‌ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి.సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగ లకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు.తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇన్‌స్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటోలను న్యూడ్ ఫోటోలుగా మార్ఫింగ్ చేసి మీ బంధు వులకి ఫోన్ చేస్తాం.ఫోటోలు పంపిస్తాం,యు ట్యూబ్‌లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని,లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవ శ్యకం అని ఎస్పీ తెలిపారు.సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత ంగా అవగాహన కల్పించా లని పోలీసులకు ఆదేశాలు ఇవ్వ డం జరిగింది అని ఎస్పీ తెలిపారు.ప్రజలు మీరు జాగ్రత్తగా ఉండండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు.

డా,,బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



నవతెలంగాణ - మక్తల్

భారత పార్లమెంటరీ నేత భారత ఉపప్రధానిగా సేవలందించి జాతి ప్రయోజనాలు కార్మిక వర్గ ప్రయో జనాలు నెరవేర్చినటువంటి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆయన వర్ధంతి సందర్భంగా బాబు జగ్జీవన్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మక్తల్‌లో నారాయణపేట క్రాసింగ్ నందు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటు వంటి మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ గౌడ్ ప్రసంగించారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు ఆలోచన విధానంతో రాజకీయ చైతన్యం కలిగిన ప్రతి ఒక్కరు జాతి ప్రయోజనాలకు కృషి చేయాలని ఆకాంక్షించారు.వర్ధంతి కార్యక్రమాలు పాల్గొన్నటువంటి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు బాబు జగ్జీవన్ రామ్ అసాధారణమైన పార్లమెంటరీ నేత అని ఈ చౌరస్తాలో బాబు జగ్జీవన్ విగ్రహం చారిత్రక సందర్భంలో నిర్మాణ మైందని త్వరలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే ఏర్పాటు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు.ఈ వర్ధంతి కార్యక్రమం లో శ్రీ సాయి రియలేఎస్టేట్ వ్యాపారి నీలప్ప ముదిరాజ్ ,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జె.నర్సిములు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య,సభ్యులు చెన్నకేశవులు, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు ప్రజా పక్షం విలేకరి ఆచప్ప,జుట్ల ఆనంద్,సహాయ కార్యదర్శి ఏలిగాండ్ల బాలప్ప, పార్టీ యూత్ నాయకులు చందపూర్ అశోక్,జుట్ల సాగర్, కేషవనగర్ బీజేపీ నాయకులు జుట్ల శ్రీనివాస్, బాబు, తదితరులు ఉన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన ఉండాలి : షి టీమ్



నవతెలంగాణ నారాయణపేట

విద్యార్థిని,విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని షిటీమ్ పోలీసులు తెలిపారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట మండలం బొమ్మన్ పాడు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో షీ టీం పోలీసులు బాలరాజ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న పలు అంశాల పైన అవగాహన పెంచుకోవాలని తెలిపారు. సామాజిక రుగ్మతులైన అంటరానితనం, బాల్యవివాహాలు తదితర అంశాల పై అవగాహన కలిగి ఉండాలని, వినయంతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని, ఆదిశగా విద్యార్థులు చదువుపై పట్టు సాధించాలని సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా వేదింపులకు గురి అయినా, ఈవ్ టీజింగ్ చేసినా, ర్యాగింగ్ చేసిన అత్యవసర సమయంలో షి టీమ్ నెంబర్ 87126 70398 సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, సమిన, భరోసా టీమ్ సభ్యులు దేవి, రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలవారు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పీసీసీ పదవిలో మదిగలకు చోటు కల్పించాలి '




నవతెలంగాణ - అయిజ

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ పదవి దళిత సామాజిక వర్గంలో (మాదిగలకు) చోటు ఇవ్వాలంటూ ఐజా పట్టణంలోని శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాల నాయకులు నిరసన చేశారు. తెలంగాణ రాష్ట్ర గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న మాదిగల పట్ల ఒక్కసారి ఆలోచించి మాదిగలకు పిసిసి పదవి ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ ,పదవి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కొరకు ఎంతగానో శ్రమించి వ్యక్తి సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనను గుర్తించాలన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో దళిత(మాదిగ)సామాజిక వర్గానికి సముచిత స్థానం లేకపోవడం ద్వారా కాంగ్రెస్‌కు దళితులకు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు కాబట్టి దళిత (మాదిగ)సామాజిక వర్గంలో ఏ ఒక్కరి కూడా ఏ పదవులు దక్కలే కాబట్టి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆలోచించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ పదవిని దళిత(మాదిగ)సామాజిక వర్గానికి వచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఒక్కసారి ఆలోచించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాదిగలకు స్థానం కల్పించే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న మాదిగ దళిత సామాజిక వర్గం కాంగ్రెస్ పట్ల సమచిత్తా న్యాయం మాదిగలకు జరుగుతుందా జరగదా అని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మాదిగ పౌరులు ఎదురుచూస్తున్నారు. మాదిగలకు పీసీసీ పదవి ఇవ్వకపోతే మాదిగలను ద్రోహం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అవుతుందని తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి కాబట్టి గౌరవనీయులు ముఖ్యమంత్రి వర్యులు ఒక్కసారి ఆలోచించి పిసిసి పదవిని సంపత్ కుమార్ కు ఇవ్వాలని తెలిపారు. పీసీసీ పదవి ఇచ్చినట్టయితే తెలంగాణ రాష్ట్రంలో దళిత (మాదిగ) సామా జిక వర్గానికి న్యాయం సమకూర్చినట్టే అవుతుంది కాబట్టి అధిష్టానం సరైనటువంటి నిర్ణయం తీసుకొవలని కోరారు. కార్యక్రమంలో ఎక్లాస్పురం మాజీ సర్పంచ్ కోడెల తిమ్మప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిలేటి ,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీను,బతుక నరసింహులు,ఆటో శ్రీనివాసులు, మల్లేష్ గౌడు,ఎక్లాస్పురం దేవన్న, ఈడిగ నరసింహులు గౌడు, బోయ ఆంజనేయులు, వడ్డే రామన్న,బోయ లక్ష్మన్న, ఎం నర్సింహులు, జార్జి, చాగదోన తిమ్మప్ప, సులేమాను, బింగి దొడ్డి సత్యాన ందం,హరిజన నర్సింహులు,చిన్న నరసింహులు, ఆశీర్వాదం, దేవదాసు, వడ్డే ఆంజనేయులు, హరిజన రాముడు,తిమ్మప్ప, ఆదాము, సీమోను, నాయక బజారి, కొండే నాగరాజు,పకీరన్న, నయుము,జజ్జన తిమ్మప్ప, బత్తలయ్య,అయిజపట్టణంలోని, వివిధ గ్రామ స్తులు, కార్యకర్తలు,నిరసనలో పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



బాలానగర్‌లో..



మహబూబ్‌నగర్‌లో..

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

బాబు జగ్జీవన్ రామ్ సేవలను రాజకీయ పార్టీల నాయకులు కొనియాడారు. శనివారం బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబెద్దుల కొత్వాల్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం, ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థ కోసం రావు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. నేటి తరం రాజకీయ నాయకులు ఆనాటి నాయకుల పనులను తెలుసుకోవాలని చేసే విధానంలో మనం నడుచుకోవాలని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మాజీ చైర్మన్ నరసింహులు సాయిబాబా మీడియా సెల్ కన్వీనర్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బస్టాండ్ కూడలి వద్ద శనివారం బాబు జగ్జీవన్ రావు వర్ధంతిని పురస్కరించుకొని వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య ఆధ్వర్యంలో వర్ధంతిని పురస్కరించుకొని ప్రసంగించారు.

జడ్చర్ల: జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్నటువంటి భారత దేశ మాజీ ఉప ప్రధానమంత్రి గౌ॥శ్రీ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి విగ్రహం దగ్గర ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి.ఆయన వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య మాదిగ,హాజరై వారు మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్రామ్ గత కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ లో ముప్పై సంవత్సరాలుగా మూడు పర్యాయాలు వివిధ శాఖల కేంద్రమంత్రిగా తన సేవలను దేశ ప్రజలకు అందించారని అన్నారు. ఆయన చేసిన సేవలను ప్రస్తుత యువకులకు తెలియజేయాలని, ఆయ నను ఆదర్శంగా తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో మాది గలు పోటీ చేసి మనవర్గాల వారికి ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు డి కృష్ణ,ఎమ్మార్పిఎస్, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ టైగర్ జంగయ్య,కొంగళి నాగరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దగ్గుల బాలరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లానాయకులు కరాటే శ్రీనుమాదిగ,అడ్వకేట్ కొంగళి శ్రీకాంత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బచ్చుళ్ళ వినోద్ కుమార్ మాదిగ,జడ్చర్ల కౌన్సిలర్ విజయ్ మాదిగ,నందారం యాదయ్య,నరిగే యాదయ్య, నర్సిములు, లింగంపేట్ కృష్ణయ్య, మల్లేష్,రాజు, లక్ష్మణ్,శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.